VISALAANDHRA, VIJAYAWADA Phone 376

ఉదయం

** Regd No. H. 203

# విశాలాంధ్ర

సంపుటి 16, సంచిక 34 ] విజయవాడ 27—4—1966 బుధవారం [ 6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

| | ఏజెంటుద్వారా | పోస్టుద్వారా |
|---|---|---|
| సంవత్సరం | రు. 38 00 | రు. 45 00 |
| ఆరు మాసాలు | 19 00 | 22 50 |
| మూడు మాసాలు | 9 75 | 11 25 |
| ఒక మాసం | 3 25 | 3 75 |

## జపాన్‌లో రైల్వే కార్మిక సమ్మె

టోక్యో, ఏప్రిల్ 26

జపాన్‌లో యీరోజు రైల్వే కార్మికులు ఆకస్మికంగా సమ్మెచేసిరి. దేశం నలుమూలలా రైళ్ళు నిలిచిపోయాయి.

# తాష్కెంట్ సద్భావాన్ని కొనసాగించడం ఏకపక్షంగా సాధ్యపడదు

## విదేశాంగశాఖ పద్దుపై చర్చముగిస్తూ లోక్‌సభలో శ్రీ స్వరణ్ సింగ్ వ్యాఖ్య

### వియత్నాం సమస్యపై లోగడ విధానంలో మార్పు లేదని ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

భారతదేశం తాష్కెంట్ ఒప్పందాన్ని, ఆ ఒప్పందం ఫలితంగా యేర్పడిన సద్భావ సరళిని తుచ తప్పకుండా ముందుకు తీసుకొని వెళ్ళాలనే యీనాటికీ వాంఛిస్తూవుంది. అయితే యిది యేకపక్షంగా సాధ్యంకాదు. పాకిస్తాన్ గూడా యిందుకు సుముఖంగా పున్నప్పుడే సాధ్యం. అని విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ యీరోజు లోక్‌సభలో చెప్పారు.

తమశాఖపద్దులపై సభలో జరిగిన సర్చకు సమాధానం యిస్తూ ఆయన యీ ప్రసంగం చేశారు.

శాంతియుత పద్ధతులద్వారా మనకు వారితోవున్న వివాదాల పరిష్కారానికి శాయశక్తులా ప్రయత్నిస్తూనే మన బలాన్ని పెంచుకుంటూ, మన జాగ్రత్తలో మనం వుంటాం అని ఆయన అన్నారు.

#### చైనా-పాక్ సంబంధాలు

ఇటీవల వెలువడిన అయూబ్ లీషావారి సంయుక్త ప్రకటనను ప్రస్తావించి, అది చైనా పాకిస్తాన్ దేశాల మధ్య ఒక రక్షణ సంధి స్వభావం కలిగి వుందని ఆయన వ్యాఖ్యానించారు.

#### వియత్నాం సమస్య

వియత్నాం సమస్యను ప్రస్తావించి జెనీవా ఒప్పందాన్ని పాటించడం ద్వారానే ఆ సమస్య పరిష్కారమయ్యే ఆశ ఏమైనా వుంటుంది అని ఆయన అన్నారు.

ఈ స్వవిహారంలో ఇబ్బందుల పరిష్కారానికి దారితీసే సంప్రతింపులు ప్రారంభింపజేసేటందుకు మన శక్తినంతా ధారపోసి కృషి చేస్తాం అన్నారాయన.

విదేశాంగశాఖ తాజానివేదికలోబొందుపరచినదే, యీ సమస్య విషయంలో భారత ప్రభుత్వం అభిప్రాయం. అది చాలా స్పష్టంగా వున్నది. అని ఆయన మధ్యలో అడ్డు ప్రశ్నలడిగిన కొందరు సభ్యులకు సమాధానం యిచ్చారు.

#### ఇండో అమెరికన్ ఫౌండేషన్‌కు సమర్థన

ఇండో అమెరికన్ ఫౌండేషన్ సభకాన్ని ఆయన సమర్థించారు. మనం ఉచ్చారణం మీద సుమారు 400 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టబోతున్నాం. ఈ ఫౌండేషన్ ద్వారా లభించే మొత్తం 4.5 కోట్లకు మించదు. అంతమాత్రాన, మన విద్యావ్యవస్థ అంతా తారుమారైపోతుందని ఎందుకు ఆందోళన పడాలి అని ఆయన ప్రశ్నించారు.

### పంచదార ఎగుమతి వల్ల 14 కోట్ల ఆదాయం

#### లోక్‌సభలో ఆహార మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

ఈ సంవత్సరం పంచదార ఎగుమతివల్ల 13 నుండి 14 కోట్ల రూపాయలు లాభాయం రావచ్చునని అంచనా వేస్తున్నామని కేంద్ర ఆహారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఎ.పి. సింధ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ భాగె ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆయన 1963 సంవత్సరంలో 3.97 లక్షల టన్నుల పంచదారను ఎగుమతి చేసేందుకు భారత పంచదార మిల్లుల సంస్థకు అధికారం యివ్వబడిందని అన్నారు.

పంచదార ఎగుమతి, స్వదేశంలో వినియోగానికి క్లిష్ట పరిస్థితి కల్పించదని శ్రీ సింధ్ విశ్వనాథపాండేకు సమాధానంచెప్పారు.

మంగళూరు వద్ద ఓడరేవును రు.27కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు మంగళూరు హార్బర్ చీఫ్ ఇంజనీర్ ఒక పథకాన్ని తయారుచేశారు.

### భారత నాల్గవ ప్రణాళికకు సహాయం

#### కోసిగిన్‌తో కౌల్ చర్చలు

మాస్కో, ఏప్రిల్ 25

భారతదేశ నాల్గవ సంవత్సర ప్రణాళికకు సోవియట్ సాయంగురించి, తాష్కెంట్ ఒప్పందం అమలు గురించి సోవియట్‌లోని భారత రాయబారి శ్రీ టి. యన్. కౌల్ నేడు సోవియట్ ప్రధాని కోసిగిన్‌తో చర్చలు జరిపారు.

భారతకు సోవియట్ ఆహార సరఫరాచేసే విషయమై నేటి సమావేశంలో యెలాంటి చర్చలూ జరగలేదని వారు అన్నారు. ఒక మాసంలో భారత ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సోవియట్ పర్యటనకు వచ్చి నప్పుడు ఈ విషయం చర్చకు రాగలదని వారు అన్నారు.

భారత ప్రణాళిక మంత్రి శ్రీ అశోక్ మెహతా రెండు నెలల్లో సోవియట్‌లో పర్యటించ నున్నారనీ, ప్రస్తుత సమావేశం అన్నహాల్లో ఒక భాగమేనని కూడా వారు చెప్పారు.

శ్రీ కౌల్ ఢిల్లీనుండి తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా తాష్కెంట్ ఒప్పందం ప్రగతిని గురించి కూడా ఆయన కోసిగిన్‌కు తెలిపారని వీరు చెప్పారు.

### బీహార్‌లో 20 వేల మంది విద్యుత్ శాఖ ఉద్యోగుల సమ్మె

#### జూన్ 10 నుండి

పాట్నా, ఏప్రిల్ 25

తగినంత బోనసు యివ్వాలని, వారానికి 36 గంటలు మాత్రమే పనిచేయించాలనీ, ఉద్యోగుల ప్రావిడెంట్‌ఫండ్ చట్టంక్రింద, అందరికీ సదుపాయాలు కల్పించాలనీ, ఉచితంగా యిళ్ళు, విద్యుత్ సదుపాయాలు కల్పించాలని డిమాండ్‌చేస్తూ 20 వేలమంది బీహార్ రాష్ట్ర విద్యుత్‌బోర్డు ఉద్యోగులు జూన్‌నెల 10 నుండి రాష్ట్రవ్యాప్త సమ్మెను ప్రారంభించ నున్నారు.

బీహార్‌రాష్ట్ర విద్యుత్ సరఫరా కార్మికుల జనరల్ కౌన్సిల్, నిన్న యిక్కడ జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం చేసింది.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ మహాసభకు హాజరైన భాతకమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గ సభ్యులు శ్రీ తమ్మారెడ్డితో కరచాలనం చేస్తున్న సోవియట్ మంత్రిణి శ్రీమతి ఫుర్ట్‌సేవా

### దిఘా రైలు ప్రమాదంపై పార్లమెంటు సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

దిఘా రైలు ప్రమాదంవల్ల పార్లమెంటులోని అన్ని పక్షాల సభ్యులు ఆందోళనను వ్యక్తపరచారు.

లూమ్‌డింగ్ ప్రమాదం జరిగిన 72 గంటలలోనే ఈ దుర్ఘటన జరగడం విని సభ్యులు విభ్రాంతి చెందారు.

ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ హేంబారువా, స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ యన్. జి. రంగా, శ్రీ మహావీరత్యాగి, శ్రీ యన్. యన్. ద్వివేదీ, చంద్రశేఖర్ మున్నగువారు ఉభయ సభలలోను తమ విచారాన్ని వ్యక్తం చేశారు. నాగా విద్రోహులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## బ్యాంక్ ఛైర్మన్‌కు పదేండ్ల జైలు శిక్ష

### అకోలా లక్ష్మి బ్యాంక్ కుంభకోణం కేసులో: ఒక కాంగ్రెస్ శాసనసభ్యునితోసహా మరికొందరు నిందితులకు గూడా శిక్షలు

అకోలా, ఏప్రిల్ 26

పూర్వపు లక్ష్మీబ్యాంక్ (అకోలా) ఛైర్మన్, సంస్థ మేనేజింగ్ డైరెక్టరు అయిన గోపాల్‌దాస్ జులాకాదాస్ మెహతా అనే అతడికి స్థానికఅడిషనల్ సెషన్స్‌కోర్టు న్యాయమూర్తి యీరోజు పదిసంవత్సరాల కారాగారవాస శిక్ష, ఒక లక్ష రూపాయల జరిమానా విధించారు. జరిమానాచెల్లించకపోతే మరో రెండు సంవత్సరాల శిక్ష అనుభవించవలసి వుంటుందని చెప్పారు.

ఈ బ్యాంక్ కొంతకాలంక్రింద లిక్విడేట్ చేయబడింది. ఈ బ్యాంక్ నిధుల కుంభకోణములో యీ గోపాల్‌దాస్ ప్రధాన నిందితుడు.

కుట్ర, అక్కౌంట్ల తారుమారు చేయడం, అందుకు దాన్యవహరించడం అనే అభియోగాల క్రింద యితడికి 5 సంవత్సరాల శిక్ష విధించబడింది.

ఇతడిపై వచ్చిన మరో 61 స్వల్ప అభియోగాలను కూడా కోర్టు ధృవపరిచి ఐ. పి. సి. రెండు సెక్షన్ల పరంగా మొత్తంమీద మరో 4మాసాల శిక్ష వేసింది.

మొత్తం 57 మంది వ్యక్తుల మీద యీ అభియోగం తేబడింది. వారిలో పదకొండు మందిని కోర్టు విడిచిపుచ్చింది. వీరంతా సమ్మక్కయి గల్లంతుచేసిన మొత్తం 57.93 లక్షల రూపాయలని ప్రాసిక్యూషన్ వారు చెప్పారు.

నిందితుల్లోఒకవ్యక్తి విచారణ ముగియకముందే మరణించాడు. మరోవ్యక్తి (బ్యాంక్ సెక్రటరీ) అప్రూవర్‌గా మారాడు.

బ్యాంక్ ప్రధాన కార్యదర్శి జోషి అనే అతడికి 3 సంవత్సరాలు, సబ్‌మనీజర్ మూల్ చంద్‌వ్యాస్‌కు 3 సంవత్సరాలు, మనోహరభాయ్ బాబర్‌భాయ్ పటేల్ అనే మహారాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ్యునికి ఒక సంవత్సరం జైలుశిక్ష విధించబడింది.

## తాష్కెంట్ నగరంలో తీవ్రమైన భూకంపం

### అపారనష్టం జరిగినట్లు తొలివార్తలు: ప్రమాదస్థలానికి కోసిగిన్ ప్రభృతుల పయనం

మాస్కో, ఏప్రిల్ 26

సోవియట్ ఉజ్బెక్ రిపబ్లిక్ రాజధాని తాష్కెంట్‌లో యీరోజు తెల్లవారుఝామున 5.23 గంటలకు పెద్ద భూకంపం సంభవించింది.

అస్తినష్టం, జననష్టం భారీగా జరిగిందనే వార్త యిక్కడకు చేరిన, కొద్దిసేపటికే సోవియట్ ప్రధాని అలెక్సై కోసిగిన్, కమ్యూనిస్టుపార్టీ నాయకులు లియోనిడ్ బ్రెజ్నెవ్ ఒక ప్రత్యేక విమానంలో హుటాహుటిని తాష్కెంట్‌కు బయలుదేరి వెళ్ళారు.

నలుగురువ్యక్తులు మరణించినట్లు, మరో 150 మంది క్షతగాత్రులై ఆసుపత్రుల్లో చేర్చబడినట్లు టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

అత్యంత పురాతనమైన, చరిత్ర ప్రసిద్ధమైన యీ ఆసియా నగరంలోని అనేక భవనాలు, ఆసుపత్రులు, పెద్ద ఫ్యాక్టరీలు కూలిపోయినట్లు తొలివార్తలు తెలుపుతున్నవి.

ఈ ప్రమాదం ఫలితంగా నష్టపడినవారికి సహాయ కార్యక్రమం అమలు జరిపేందుకు, యితర చర్యలు తీసుకొనేటందుకు, రిపబ్లిక్ ప్రభుత్వం డిప్యూటి ప్రధాని, నిర్మాణాల విభాగం అధిపతి ఇగ్నెటివోరికోవ్ అధ్యక్షతన ఒక ప్రత్యేక కమిషన్‌ను నియమించింది.

### విజయవాడ ఉష్ణోగ్రత

విజయవాడ, ఏప్రిల్ 26

విజయవాడలో మంగళవారంనాడు ఉష్ణోగ్రత 106° డిగ్రీలు వున్నది.

### మెదక్ సమీపంలో దొంగరవాణా బియ్యం పట్టివేత

హైదరాబాద్, ఏప్రిల్ 25

మెదక్ జిల్లాలో సరిహద్దు గ్రామమైన హోమానగరమునుండి మైసూరుకుదొంతనంగా 9మంది చేరవేస్తున్న 390 క్వింటాలుల బియ్యాన్ని నేర నిరోధకశాఖవారు గత శుక్రవారంనాడు స్వాధీనం చేసుకొన్నారని నేడక్కడినుండి అలస్యంగా అందిన సమాచారం తెలియజేస్తున్నది.

తదనంతరం ఆ వ్యక్తులను నేర నిరోధక దారు అరెస్టు చేశారు.

ఇటీవల చేతనాలను సవరిస్తూ కేరళ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఫలితంగా డబ్బురూపంలో లాభిలని ఎస్.టి.వో. లను ఇతరత్రా కొన్ని సదుపాయాలను చేయటానికి కేరళ ప్రభుత్వం సుముఖంలో వున్నదని కేరళ గవర్నర్ అన్నారు.

### సంయుక్త సమావేశాల పక్షనాయకుల్ శ్రీ వాసవేదా హర్షం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

కేంద్రప్రభుత్వానికి, దాని ఉద్యోగులకు మధ్యనున్నవివాదాలనుసామరస్యపూర్వకంగా పరిష్కరించుకొనేందుకు, సంయుక్త సమావేశాల పక్షకాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యిచ్చిన ప్రకటనకు భారత రైల్వే మెన్. నేషనల్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ యస్. అర్. వాసవదా నేడు హర్షం ప్రకటించారు. ఈ ప్రకటనను కేంద్ర ప్రభుత్వోద్యోగులు హరింపగలరని ఆయన అన్నారు.

## అస్సాం రైలు ప్రేలుళ్లకు విదేశీ బాంబులు కారణం

### ప్రాథమిక దర్యాప్తు జరిపిన కేంద్రమంత్రి వెల్లడి

కలకత్తా, ఏప్రిల్ 25

లుండింగ్, దీపూలలో గొప్ప ప్రేలుడు శక్తిగల విదేశీ బాంబులు ప్రయోగింపబడినట్లు నిపుణులు చెప్తున్నారని నేడు రైల్వేల సహాయమంత్రి శ్రీ రామసుభాగ్ సింగ్ పత్రికా విలేకరులతో అన్నారు.

ఏప్రిల్ 20, 23 తేదీలలో అస్వేషన్లలో నిలచిన రైలు బళ్ళలో జరిగిన ప్రేలుళ్ళ గురించి ప్రాథమిక విచారణపై ఈశాన్య సరిహద్దు రైల్వేలోని లుండింగ్, దిఘాలకు వెళ్ళి తిరిగి వస్తున్న సహాయ మంత్రి డమ్‌డమ్ విమానాశ్రయంలో విలేకరులను కలుసుకున్నారు.

దిఘాలో రాండు ప్రేలిన బోగీకి సూదిగజాల లోపునున్న ఘటనలు దెబ్బతిన్నాయని, ఇది యుద్ధంకన్న భీభత్సకరమైన దుర్ఘటన అని ఆయన అన్నారు.

తాము గౌహాతినుంచి బయలుదేరేముందు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో ఫోన్ మీద మాట్లాడినట్లు ఆయన చెప్పారు.

ఆ రాండు రెక్కడినుంచి వచ్చిన దీ ఇంకా తేలలేదన్నారు. ఆచూకీ తీయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

ఆ ప్రాంతం ప్రజలు, ముఖ్యంగా రైల్వే పనివారు మంచి ధైర్యంగా పుంకకం తన కెంతో ఆనందం కలిగించిందని ఎన్నారు.

రైల్వే సంబంధాలు లేకుండా చేసి, ఆ ప్రాంత ప్రజలలో గందరగోళం కలిగించడం ఆ ప్రేలుళ్ళ ప్రధానోద్దేశమని వుంటుందనుకొంటానని, ప్రజలు ధైర్యంగానే వున్నారని, ఆ ప్రేలుళ్ళ అనంతరం టూరా ప్రయాణీకుల సంఖ్య తగ్గనే లేదని ఆయన అన్నారు.

### దిఘా రైలు ప్రమాదం దుర్ఘటనలపైదర్యాప్తు

#### ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

అస్సాంలో యీ మధ్య రోజుల్లో జరిగిన రైలు ప్రమాదాలపై దర్యాప్తులో తోడ్పడేందుకు కేంద్ర ప్రభుత్వం హోంశాఖకు చెందిన ఒక సీనియర్ ఉద్యోగిని పంపుతున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి యీరోజు లోక్‌సభలో ప్రకటించారు.

### సోవియట్ వాగ్గేయకారులు మద్రాసు రాక

మద్రాసు, ఏప్రిల్ 25

ప్రముఖ సోవియట్ వాగ్గేయకారులు షాల్వా స్మెలిట్స్, ఎవ్జెన్ లాజరెవ్‌లు భారత్-సోవియట్ సాంస్కృతిక బృందాల మార్పిడి కార్యక్రమాన్ననుసరించి నేడిక్కడకు వచ్చారు. వీరు కలకత్తానుంచి వచ్చారు.

### సెనిగాల్ జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడు భారత్ రాక

కలకత్తా, ఏప్రిల్ 26

భారతదేశంలో వుండడానికి తాను యెంతో సంతోషిస్తానని సెనిగాల్ జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడు లమిన్‌గ్యూయే నేడిక్కడన్నారు. కలకత్తాలో మూడు రోజుల పాటు పర్యటించడానికి యిక్కడకు వచ్చిన సందర్భంగా దండం విమానాశ్రయంలో పత్రికావారితో ప్రసంగిస్తూ తాను పారిస్‌లో వున్నప్పుడు, అధ్యక్షుడు డీగోల్ భారతదేశం పర్యటించవలసిందిగా తనకు చెప్పారనీ, తాను చదువుకొన్న భారతదేశంలో పర్యటించడానికి సంతోషిస్తున్నానని ఆయన అన్నారు.

## రిపబ్లికన్ ఫోర్జ్‌ని బిర్లాలకు కట్టబెట్టకుండా నిరోధించేందుకు ప్రత్యక్ష కార్యాచరణ

### ప్రాగాటూల్స్ కార్పొరేషన్ ఉద్యోగుల యూనియన్ నిర్ణయం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 25

రిపబ్లికన్ ఫోర్జ్ పరిశ్రమను బిర్లాకు కట్టబెట్టజూస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలకు వ్యతిరేకంగా తాము నిరవధికంగా ప్రత్యక్ష కార్యాచరణకు దిగగలమని ప్రాగాటూల్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ సర్వసభ్య సమావేశం నిన్న యిక్కడ తీర్మానించింది.

ఈ సమావేశానికి శ్రీ యస్. సత్యనారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

రిపబ్లికన్‌ఫోర్జ్ పరిశ్రమను ప్రాగాసంస్థకు అప్పగించి జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా దానిని ప్రభుత్వ పరిశ్రమగా పెంపు చేయాలని సమావేశం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఈ పరిశ్రమను బిర్లాల ఆల్విన్ కంపెనీకి దత్తంచేసేటందుకు పథక రచనచేస్తున్నదని యీ సమావేశం రాష్ట్ర ప్రజలకు, ప్రజాస్వామికవాదులకు హెచ్చరించింది.

పోర్జ్ పరిశ్రమను నిర్వహించడానికి అవసరమైన శక్తిసామర్థ్యతలు, నైపుణ్యం ప్రాగా కార్పొరేషన్‌కు గలవనియీ సమావేశం తెలియజేసింది.

#### బిర్లాల గుత్తాధిపత్యం

రాష్ట్ర పరిశ్రమలను బిర్లాలకు కట్టబెట్టే రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని యూనియన్ అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరెడ్డి నిశితంగా విమర్శించారు. ఆంధ్ర పారిశ్రామిక వ్యవస్థను బిర్లా సంస్థలు తమ కబంధ హస్తాల్లో బిగించివేస్తున్నవని చెబుతూ, హైద్రాబాద్‌లోని ఆల్విన్స్, ఆస్బెస్టాస్, పరిశ్రమలనూ, సిర్పూర్‌లోని కాగితం, సిమెంటు మిల్లులనూ స్వాధీనం చేసుకొని ప్రభుత్వమే నిర్వహించాలని ఆయన కోరారు.

రిపబ్లికన్ పోర్జ్‌వంటి కీలక పరిశ్రమను గుత్తపెట్టబడితే బిర్లా కంపెనీకి అప్పగించడాన్ని ప్రతిఘటించేటందుకు, రాష్ట్రంలోని వివిధ రాజకీయ పక్షాలు, కార్మిక సంస్థలు కలిసికట్టుగా కృషిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### ముఖ్యమంత్రిపద్దకు కార్మిక నాయకుల రాయబారం

హైదరాబాద్ ఏప్రిల్ 26

రిపబ్లిక్ పోర్జ్ కంపెనీని బిర్లాలకు అప్పగించడానికి పెట్టరాదని కోరుకూ ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకులు ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రిపద్దకు రాయబారం నడిపారు.

ఈ రాయబార వర్గంలో ఏ.పి.టి.యు.సి ప్రధాన కార్యదర్శులు శ్రీ ముద్దమ్ మొహిద్దీన్, ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణరెడ్డి; కార్యదర్శులో ఒకరైన శ్రీ దోళ్ళభట్ల సత్యనారాయణ ప్రభృతులు వున్నారు.

సింగరేణి గనుల ప్రాంతంలో ఐ. ఎన్. టి. యు. సి. మరో దుంతగాలు గురించి గూడా వారు ముఖ్యమంత్రికి వివరించారు.

ప్రతినిధివర్గం నివేదించిన అంశాలను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించగలదని ముఖ్యమంత్రి వారికి సమాధానం యిచ్చారు.

(బి. వి.)

రెండు ఉత్తమ సాంఘిక నాటకాలు

రవి ఆర్టు థియేటర్సు (రిజిష్టర్డు) విజయవాడ వారి

రక్తకన్నీరు | కలికాలం

నటవర్గం: శ్రీ నాగభూషణం, శ్రీమతి సీత అండ్ పార్టీ

| | |
|---|---|
| 27-4-66 సత్తెనపల్లి | 3-5-66 నాగరకర్నూలు |
| 28-4-66 పామూరు | 4-5-66 కొల్లాపురం |
| 29-4-66 ప్రొద్దుటూరు | 5-5-66 కొత్తకోట |
| 30-4-66 మద్దికెర | 21-5-66 అనకాపల్లి |
| 1-5-66 ఎమ్మిగనూరు | 22-5-66 యలమంచిలి |
| 2-5-66 గద్వాల | 24-5-66 కాశీనగర్ |

25-5-66 బరంపురం

అనంతపురం' అనపర్తి, తుని, విశాఖపట్టణం కేంద్రాల తేదీలపై నిరీక్షించండి

వివరములకు:

చిరునామా: రవి ఆర్టు థియేటర్స్ గోపాలరెడ్డిరోడ్, విజయవాడ-2

# విశాలాంధ్ర

## మాటల్లో గాంభీర్యం చేతల్లో దిగజారుడు

రసాయనిక ఎరువుల ఒప్పందాన్ని సమర్థించుకుంటూ ప్రధాని ఇందిరా గాంధి పత్రికా గోష్ఠిలోనూ, రేడియో ప్రసంగంలోనూ చెప్పిన మాటలన్నీ, ప్రభుత్వ లొంగుబాటు విధానాన్ని సమర్థించుకోవటానికి ఆమె చేస్తున్నయత్నం మాత్రమే.

ప్రధాని చెప్పిన విషయాల కంటె, చెప్పకుండా పదలివేసిన విషయాలు చాలా ఉన్నాయి. అవి చాలా ముఖ్యమైనవి కూడా.

అమెరికా షరతులన్నిటికీ అంగీకరించిన పిమ్మటకూడా దేశంలోని రసాయనిక ఎరువుల ఉత్పత్తి మూడింట రెండువంతులు ప్రభుత్వ రంగంలోనే ఉంటుందనీ, కనుక మన మూలవిధానాల కేమీ భంగంరాదని ఆమె వాదన.

మూడింట ఒక వంతు అమెరికా దయాధర్మాలపై ఆధారపడే విధంగా, రసాయనిక ఎరువుల పరిశ్రమను నిర్మించుకోవడంలోని ప్రమాదం సామాన్యమైనది కాదు.

ప్రభుత్వ రంగంలో ఉత్పత్తి పంపకం, ప్రస్తుతం వలెనే అసంతృప్తికరంగా కొనసాగుతుంటే మూడింట ఒక వంతు అమెరికన్ పెట్టుబడిదారుల స్వేచ్ఛాదోపిడీకి వదలివేస్తే, ఆ సంతృప్తి అంతటితో ఆగుతుందనే నమ్మకం మేముంది?

ప్రభుత్వ రంగంలోనే, విదేశీ, స్వదేశీ ప్రయివేటు పెట్టుబడిదారుల ఏజెంట్లుఎందరోఉన్నారుఉత్పత్తిలో జాప్యంకలిగించటానికి వారు ఎన్నో ప్రయత్నాలుచేస్తున్నారు. కనుక ఈ పోటీలో ప్రభుత్వరంగం బలహీనపడి, ఉత్పత్తిపంపిణీలలో సగానికి నగం అమెరికన్ ప్రయివేటు పెట్టుబడిదారులకు దఖలుపడితే ఆశ్చర్యం లేదు.

ప్రపంచ బ్యాంకు విధించిన షరతులు ఇంకా చాలా ఉన్నాయి. వాటిని ప్రభుత్వం అంగీకరించనూ లేదు నిరాకరించనూలేదు. అంతిమ నిర్ణయం అశోక్ మెహతాకు వదలివేయబడ్డది.

రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలకు ముడిపదార్థంగా నాఫ్తా ఉపయోగపడుతుంది. ఇది మన దేశంలో పుష్కలంగాఉన్నది. ఐతే దానిని వాడటానికి అమెరికన్లు ఇష్టపడటంలేదు. పర్షియన్ సింధుశాఖ నుండి ద్రవరూపంలో అమ్మోనియాను దిగుమతి చేసుకోనివ్వాలని ప్రపంచ బ్యాంకు షరతు.

మన దేశంలోని నాఫ్తా అంతా వ్యవసాయానికే సన్నహాటు.

ద్రవరూపంలో అమ్మోనియాను దిగుమతి చేసుకోవటం ఎందుకో తెలియదు. నిజానికి రసాయనిక ఎరువులతయారీలోదానికంత ప్రాధాన్యం లేదు. పోనీ ఉందనుకున్నా దిగుమతి చేసుకోనక్కరలేదు. ఏమంటే ఆ పదార్థాన్నిమన దేశంలోనే తయారుచేసే సాంకేతిక పరిజ్ఞానం అమెరికన్లకు లేదా? భారత ప్రభుత్వం ఇటీలో ఈ విషయమై ఇటీవలనే ఒకఒప్పందం చేసుకొన్నదని, ద్రవరూపంలో అమ్మోనియాను మనదేశంలోతయారు చేసేందుకు ఇటలీ కంపెనీ అంగీకరించిందని వార్త వెలువడ్డది. మరి ఆ ఒప్పందం ఏమైనట్లు? పర్షియన్ సింధుశాఖనుండిదిగుమతి ఎందుకు?

దిగుమతులను ఇలా పెంచుకుపోతున్న కొద్దీ ఐదేళ్ల వ్యాపారం మన్ను పెరుగుతున్నది. నాలుగో ప్రణాళికలో నాలుగేండ్లు కోట్ల విదేశీ మారకం అనుసరణమవుతుంది. మొదట అనుకోగా ఇప్పుడది 4700 కోట్లు అయింది.

అంతేగాదు; తాము ఉత్పత్తి చేసే ఎరువుల్లో 30శాతం మాత్రమే ఒక నిర్ణీత ధరకు యీ ఫ్యాక్టరీలు ప్రభుత్వానికి అమ్ముతాయి. మిగతా సరుకును తమకు నచ్చిన ధరకు తమకు నచ్చిన వ్యక్తులకు, కంపెనీలకు, అమ్ముతాయి. అలా అమ్మేప్రాంతాల్లోప్రభుత్వరంగంలో తయారయ్యే ఎరువులు ప్రవేశించరాదు. అసగా భారతదేశంలో, కొన్ని దీవులు ఏర్పడతాయన్న మాట. ఆ దీవులలో, రసాయనిక ఎరువుల వ్యాపారం అంతా అమెరికన్లదే. భారత ప్రభుత్వానికి అందులో ప్రవేశంకూడా ఉండదు.

ఇది ఆర్థిక వలసవిధానానికి సమానా కాకపోతే మరేమిటి?

ప్రధాన మంత్రి కార్యదర్శి శ్రీ ధూ ఇటీవల మాట్లాడుతూ, రసాయనిక ఎరువుల విషయంలోనే గాక ఇతర పరిశ్రమల విషయంలో కూడా అమెరికన్లకు మెజారిటీ షేరులు లివ్వటానికి ప్రభుత్వం అంగీకరించింది అన్నారు. అయితే ఆ పరిశ్రమల పేరేమో చెప్పలేదు.

ఈ విషయమై ప్రధాని ఇందిరా గాంధి, భారత పారిశ్రామిక వేత్తలతో త్వరలో చర్చించనున్నట్లు కూడా వార్త వెలువడ్డది.

ఇలా ఒక్కొక్క అడుగే క్రిందికి దిగజారుతూ, ప్రజాతంత్ర సోషలిస్టు వ్యవస్థ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రధాని గాంధి ప్రకటనచేసి ఏమిలాభం? ఈ ప్రకటనలను ఎవరు నమ్మగలరు? ప్రజలను మభ్యపరచటానికి కాకపోతే ఈ ప్రకటనలు ఎందుకు చేస్తున్నట్లు?

ఈ వ్యవహారంలో ప్రధాని వ్యక్తిగత బాధ్యత కూడా వుంది.

ఈ ఒప్పందంపై మన దేశంలో నాలుగు నెలలుగా చర్చ జరుగుతున్నది. జైపూర్‌కాంగ్రెసు మహాసభలో కామరాజ్ ఈఒప్పందాన్ని విమర్శించారు. కాని ఇందిరాగాంధి అనాడు, ఆ తర్వాత పెక్కు సందర్భాలలోనూ ఈ ఒప్పందాన్ని బలపర్చారు.

మంత్రి వర్గచర్చలలో శ్రీ సుబ్రహ్మణ్యం, అశోక మెహతాలు, ఏది ఏమైనా ప్రపంచ బ్యాంకు షరతులన్నిటినీఆమోదించవలసిందేననే లొంగుబాటు వైఖరి తీసుకోగా, వారిని ప్రధాన మంత్రి బలపరచింది.

స్వదేశీ పరిశ్రమలను పెంపు చేసుకోడం ద్వారా, దిగుమతుల బెడద తగ్గించుకో వచ్చునని వాదిస్తున్న శ్రీ టి. యన్. సింగ వంటి వారి వాదనను ప్రధాని త్రోసిపుచ్చింది.

దిగుమతులను పీలైనంత పెంచాలనేది అమెరికన్ల షరతు. భారతీయపరిశ్రమలను పెరగనుండా అడ్డుకునేందుకు వారు అవలంబిస్తున్న ఎత్తుగడల్లో ఇది ఒకటి ఈ ఒత్తిడిని నిరాకరించటానికి బదులు, ప్రధాని ప్రోత్సహంతో, అశోక్ మెహతా, ఈ షరతును ఆమోదిస్తున్నారు. దిగుమతుల ఖర్చులు చెల్లించేందుకు అమెరికా 15 లక్షల డాలర్లు అప్పు ఇస్తే వారు కోరిన దిగుమతి సడలింపులన్నిటికీ అంగీకరించటానికి శ్రీ మెహతా సంసిద్ధత వెలిబుచ్చుతున్నారు.

ఇంధనవలస భారతీయ పరిశ్రమలు మూలపడతాయి. స్వయం సహాయక సూత్రం ధ్వంసమవుతుంది. అప్పులు పెరుగుతాయి, పరాధీనత హెచ్చుతుంది.



### దేశాన్ని కాపాడిన 'పద్మశ్రీ'

1965 ఆగస్టు మొదటివారంలో కాశ్మీరులోకి పాకిస్తాన్ దొంగచాటుగా ఎంపిన సాయుధ మూకను గురించిన వర్తమానాన్ని మొట్టమొదట మన ప్రభుత్వాధికారులకు అందజేసిన పేదరైతు శ్రీమహ్మద్ దిన్‌జగన్.

ఆయన కాశ్మీరులో మారుమూలవున్న వర్కాసీ గ్రామస్థుడు. ఆయన తన గొర్రెలను బర్రెలను మేపుకొంటూ పచ్చిక బయళ్ళలో నున్న సందర్భంలో పాక్ సాయుధమూక వచ్చి, తమకు సిగరెట్లు తెచ్చి పెట్టవలసిందని, భారత సైనికుల ఉనికి వివరాలను తెలుపవలసిందని, అందుకుతాము ప్రతిఫలం ముట్టజెప్పగలమని ఏజేవో ఆశలు చూపారు.

కాని, మహమ్మద్ దిన్‌జగన్ పాక్ విద్రోహులను గట్టి నమ్మకం కలిగించి వారి వద్దనుండి బయలుదేరి, సరాసరి ప్రభుత్వాధికారులవద్దకు వచ్చిదుష్చక్రమూకను గురించిన వివరాలు అందజేశారు.

ఆయన చేసిన అమోఘమైన దేశసేవకు భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' బిరుదులో ఆయనను ఏప్రిల్ 20వ తేదీన సత్కరించింది.

# స్వయంసహాయకత్వానికిసమాధి

## భారతప్రధాని పత్రికావిలేకరులసభపైఒకసమీక్ష

నయాపైసల విధాన విషఫలాన్ని మింగించే బందుకు శ్రీమతి ఇందిరానుంది భారత దేశానికి తియ్యటి కబుర్లు చెప్తున్నారా? ప్రధాన మంత్రి మొదటి పత్రికా విలేకరుల సభలో హుర్రుప్పు 35 నిమిషాలూ విలేకరుల మెదడులలో ఈ ప్రశ్న తలఎత్తుతూనే వుంది,

ఏప్రిల్ 19 న జరిగిన పత్రికా విలేకరుల సభలో ఆమె చెప్పిన కొత్తవిషయాలేమీలేవు. పాత, కొత్త విధానాలు ఏ ఒక్క దానిమీదా ఆమె ఒక్కమాట అడలేదు.

విధాన సమస్యలమీద, ముఖ్యంగా నూతన విధానాలను గురించి ప్రశ్నలు వేయవలదని ప్రధాని మొదటనే మన పెట్టారు. పార్లమెంటు సమావేశం జరుగుకుంటగా బయట ఏదన్నా విధాన ప్రకటన జరుగుతే పార్లమెంటులో సాగలాగుదారని ఆమె భయపడ్డారు.

విలేకరుల ఇబ్బందులను ప్రశ్నల రేషనింగ్ ఒకటి రోజయింది. ప్రధాన సమావారాన్ని ఒక్కొక్క విలేకరికి రెండేసి ప్రశ్నలకు పరిమితి పెట్టారు. ప్రధాని మరికాస్త సబుద్ధి నుపయోగించి దానిని ఒకటిమాత్రమే చేశారు.

వెంటబడి వేసే చిక్కు ప్రశ్నలనుంచి తప్పించుకొనేటందు కది మంచి మార్గం అయింది. ఎరువుల ఒప్పందం గురించి ఆమె చేసిన ప్రకటనలలోని అసందర్భతను ఒక విలేకరి చూపించి నొక్కి అడిగేసరికి 'మనిషికో ప్రశ్న'అనేసూత్రంతో ఆయన నోటికి చక్కగా తాళం తగిలిందనిపించింది.

లాప్కెంట్ భాషనను పునరుద్ధరించాలనే కోరికను తెలిపి, భారత పాకిస్తాన్ నాయకుల మధ్య మంత్రులస్థాయిలో సమావేశం జరిగే అవకాశం వుందన్నప్పుడు మాత్రమే ఆమె కాస్త స్వతంత్ర తను కనబరిచారు.

తప్పు అనుకోకపోతే - మిగిలిరిదంతాపట్టి దబ్బాకొట్టుడు అనాలి. ప్రభుత్వం ప్రకటించిన విధానాలు దేనినీ అభివృద్ధి నిరోధక మార్గానికి పట్టించడం లేదని పట్టి చూపితే ఎవ్వరూ నమ్మరనే విషయం ఆమెకు తెలిసినట్లులేదు.

భారతదేశపు ప్రైవేట్‌పరిశ్రమలలో విదేశీ సన్నలను మెజార్టీ వాటాలుండరాదని పారిశ్రామిక విధాన తీర్మానంలో ఎక్కడుందేం?- అని శ్రీమతి గాంధి పదేపదే ప్రశ్నించారు.

పారిశ్రామిక విధాన తీర్మానంలోని అనేక అంశాలను ప్రభుత్వం అతిక్రమిస్తూంది. ఉదాహరణకు - ఇనుము, ఉక్కు పరిశ్రమలు ప్రభుత్వ రంగంలో వుండవలసి వున్నా ఉక్కు ఇనుము కర్మాగారాలను ప్రైవేట్ వ్యక్తులు నిర్మించేటందుకు అనుమతి నిస్తూ ప్రభుత్వం పనకొంటు లైసెన్సులు నివ్వింది. అదే విధంగా బొగ్గు, లిగ్నైట్, నూనె శుద్ధి, భారీ విద్యుత్పరికరాల విషయంలో కూడా జరిగింది.

అయితే అవి చెప్పకుండా మాత్రమే.ఇచ్చుకున్నాయి. అయితే వానిని సాధారణ మాత్రస్తున్నారనేదే ఆందోళన. ప్రభుత్వ రంగంలో లాగా హామీగాని, ప్రైవేటు రంగంలోగాని విదేశీసంస్థలు మెజార్టీ వాటాలు కలిగి వుండనిచ్చే విధానం విషయంలో కూడా అంతే.

ఈ హామీపై తీసుకోవడంలో అమెరికను ప్రభుత్వమూ, ప్రపంచ బ్యాంకూ నిర్వహించిన పాత్రను విస్మరించలేదు. మన ఆర్థిక విధానాల మీద ప్రపంచ బ్యాంకు తీర్పరితనం చేయడం లేదని శ్రీమతి గాంధి ఎంత చెప్తున్నా ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఒత్తిడికి లొంగుతూంది.

భారత దేశం సరిగ్గా వ్యవహరించుతే తప్ప ఇంక సాయం ఇవ్వబోమని అధ్యక్షుడు జాన్సనూ, ప్రపంచబ్యాంకూ స్పష్టం చేశారు. వ్యవహరించడం అనేది వారికి నచ్చడాటు అయ్యేలాగని అర్థం. అలా లేపంటే అది సరిగ్గా వున్నట్లు కానేకాదు.

ఆ వ్యవహరించేదెట్లో కూడా వారు సలహా ఇస్తారు. ఆ సలహాలు అర్థిక రంగంలో ప్రభుత్వం నిర్ణయించుకొన్న విధానాలకు వ్యతిరేకంగానే వుంటాయి. అది తప్పదు. భారతదేశం ప్రకటించిన విధానాలకు అనుగుణమయిన సలహాలు ప్రపంచ బ్యాంకు ఎప్పుడైనా ఇచ్చినట్లు ఒక్క ఉదాహరణ ఇవ్వగలరా, ఎవ్వరయినా.

శ్రీమతి గాంధి వాషింగ్టనులో వుండగా పి. ఎల్ 480 ఆహార ఒడంబడికను భారతదేశానికి పంపేటందుకు అమెరికా అధ్యక్షుడు జాన్సను కోరినప్పుడు అమెరికను కాంగ్రెసుచేసిన తీర్మానాన్ని గమనిస్తే అమెరికా సాయానికి షరతులులేవంటూ ప్రధాని చేసిన ప్రకటనలోని అమాయకత్వం బయటపడిపోయింది.

తీర్మానంలోనిమొదటిమాటలివి: తమదేశం యొక్క అత్యధిక వ్యావసాయిక సంపదను అత్యధికోపయోగకరంగా, అమెరికా విదేశాంగ విధానాన్ని ఇంకా ముందుకు తీసుకుపోవుటకు వినియోగించాలనేది అమెరికను

శ్రీ పి. వి. పరకాల్

విధానం అని కాంగ్రెసు స్పష్టంగా ప్రకటించినప్రకారం..."

అమెరికాలో వున్నప్పుడు శ్రీమతి గాంధి "వైనాను నిలపరించాలి" అంటూ మాట్లాడేవు. అమెరికా విదేశాంగ విధానాన్ని ఇంకా ముందుకు తీసుకుపోయేటందుకేనా, ఆమె అ మాటలాడింది? నియంత్రణలో శాంతి నెలకొల్పాలని అధ్యక్షుడు జాన్సన్ మనస్ఫూర్తిగా కోరుకున్నాడనడం కూడా అబద్ధంగానే అయిపుంటుంది.

శ్రీమతి ఇందిరాగాంధి ప్రధానిగా ఎన్నిక అయాక నేటివరకు వియత్నాం విషయంలో మన విధానం ఏమిటో ఆమె స్పష్ట ప్రకటన చేయనేలేదు. ఏమంటే - వియత్నామ్‌లో అమెరికా చర్యలను గురించి భారత ప్రభుత్వం ఏమీ అనదు. అధ్యక్షుడు జాన్సన్ చేసిన పని ఏదన్నాభారతప్రభుత్వవిధానానికనుగుణంగా వున్నప్పుడు మాత్రం దాని సమర్థనంటిస్తుంది - అంటూ అమెరికా ప్రభుత్వంతో మాట ఇచ్చాడు చేసుకొన్నదాని కిది పరిణామం అయివుంటుంది.

ఇంక, ప్రస్తుతం జోరెత్తుచ్చుకొని ఆలోచిస్తూనా అమెరికాలో పర్యటిస్తున్నాడు. పరో దాన్నంతా సచ్ఛీంద్రబాటకి వెళ్ళాడు న్నారు. ఆయన ప్రసంగ ధ్యానం ఆ దేశాల సమస్యలనే అలోచిస్తూనా అంత మాత్రం విడిగా ఎక్కిస్తున్నట్లు వెళ్ళేను.

దిగుమతులు సరేవ్యగా జరగనివ్వటంలో, చేయలో కాంట్రోల్స్ తొలగించటంలో, కొత్త పరిశ్రమలకైతే లైసెన్సు లివ్వటంలో నిబంధనలలో, వ్యవహారాన్ని పరిశ్రమగా మార్చడంలో భారత ప్రభుత్వం ఎంతవరకు ముందుకు పోగలదో ఎవరికీ అంచనాకి మాత్రం తెలియదు.

అనేక 'సలహాదారీ' సంస్థలలో ఎంత వెనకలో అమెరికను నిపుణులు ఇకనుంచి దిగుతారు. గ్రామీణ ప్రదేశాలమీద, పరిశ్రమలకు లైసెన్సు లివ్వటం గురించి, ఉగుపుపుంపు ప్రత్యామ్నాయాలు సూచించే ఉండుకు, సాంకేతిక విద్య గురించి, వ్యవసాయాభివృద్ధి గురించి. పరిశోధన క్రమం గురించి, ఇంకా ఇంకా అనేకమయిన అదేమాదిరి ప్రాధాన్యతలగూర్చి వారు సలహా లిస్తారు. చేసలు పట్టుకోడానికి కూడా అమెరికను సలహాదారులు మన కవసర మయ్యేటట్లుంది!

అమెరికను లెంతవిశాలమిస్తారో దాని మీద మనం స్వయంసహాయం ఆధారపడి వుంటుందని శ్రీమతి గాంధీ అనడం ఎంతో హాస్యం కలిగించింది. తర్వాత పుచ్చుకోవలసిన అవసరం లేకుండా ఇప్పుడే ఎక్కువగా తీసేసుకోవాలట.

ఇటీవల సెక్రటేరియటులో స్వయం సహాయం గురించి అట్టే వినబడ్డంలేదు. స్వయం సహాయానికై స్వాత్మన ప్రయత్నించాలన్నమాట పదలి ప్రభుత్వం "తాంత్ జిందాబాద్" లన్న నినాదం ఎత్తుకొన్నదని లందరికీ అర్థమయి పోయివుంటుంది.

(న్యూఏజ్ నుంచి)

## వాషింగ్టన్‌లో అశోక్ మెహతా చర్చలు

వాషింగ్టన్ ఏప్రిల్ 2౧

"వివిధ రంగాలలో భారతదేశాభివృద్ధిని గురించి, మేమేం చేస్తున్నాం, మేమేం చేయాలని వరకాలు చేస్తున్నాం" అనే అంశానికి సంబంధించిన విషయాలను గురించి చర్చలు జరిపానని భారత ప్లానింగ్ శాఖా మంత్రి శ్రీ అశోక్ మెహతా సోమవారం సాయంత్రం అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్, ఆర్థిక వ్యవహారాల సహాయ కార్యదర్శి థామస్ మేన్‌లో చర్చలు జరిపిన అనంతర పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

భారత దేశాభివృద్ధికి విదేశీ ఆర్థిక సహాయంపై అమెరికా అధికారులతోనూ, ప్రపంచ బ్యాంకు అధికారులతోనూ చర్చలు జరిపే నిమిత్తం గతవారం శ్రీ అశోక మెహతా వాషింగ్టన్‌కు వచ్చారు. అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్‌తో ఒక గంటపాటు, మేన్‌తో 50 నిముషాలపాటు శ్రీ మెహతాచర్చలుజరిపారు. తిరిగి డీన్‌రస్క్‌తో మే 4 న చర్చలు జరుపుతానని ఆయన తెల్పారు.

బ్రహ్మపుత్రా లోయను అభివృద్ధి పరచడంలో భారత - పాక్‌దేశాలు సహకరించుకునేలా చేయాలని ప్రపంచబ్యాంకు ప్రతిపాదించినట్లు పచ్చిన వార్తలపై పత్రికా విలేకరులడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆర్థిక సభలలో భారత - పాక్ సహకార సమస్యను ప్రపంచ బ్యాంకు లక్ష్యాలు జాక్షిపుడ్స్ గత వారం తాను ఆయనను కుర్చున్నప్పుడు ప్రస్తావించారని శ్రీ మెహతా చెప్పారు. ఉభయ దేశాలమధ్య సహకారాన్ని గురించి సాధారణ చర్చలు జరిగాయని అంతేగాని ఒక ప్రత్యేక పథకాన్ని గురించి చర్చించలేదని అన్నారు. పథకాల నిర్వహణలో సహకారానికి పాకిస్తాన్ సంసిద్ధపడితే, భారతదేశం అలాంటి సహకారానికి విల్లప్పుడూ స్వాగతం చెబుతుందని తాను ప్రపంచ బ్యాంకు అధ్యక్షునికి తెల్పానని శ్రీ మెహతా అన్నారు.

ఈ సంయుక్త పథకాలకు అవసరమైన విదేశీ సహాయం భారతదేశానికి గాని, పాకిస్తాన్‌కు గాని లభ్యం కావటం కష్టం అనే అభిప్రాయాన్ని శ్రీ మెహతా వ్యక్తంచేశారు. ఉభయదేశాలు పంచవర్ష ప్రణాళికల నిర్వహణకై విదేశీ ఆర్థిక సహాయాన్ని కోరుతున్న దృష్ట్యా ఇది అసాధ్యమని ఆయన భావించినట్లు తెలుస్తున్నది. సమస్యపరిష్కారానికి అవసరమైన చెప్పజూపానికి ఆయన సిద్ధంగా ఉన్నారు. నిర్దిష్ట ప్రతిపాదనలు వెలువడేంతవరకు ఎంతకాలమ్ అవసరమో నేను చెప్పజాలను అని ఆయన అన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు, భారతదేశానికి ఎంత విదేశీ మారకద్రవ్యం అవసరమో చెప్పజాలనని ఆయన అన్నారు. ఆందుకు సంబంధించిన సమాచారాన్ని ప్రపంచ బ్యాంకుకు అందజేశామని, బ్యాంకు నిపుణులు ఈ అంశాలను పరిశీలించవలసి వుందని ఆయన చెప్పారు.

అమెరికా భారతదేశానికిగాని, మరే ఇతర దేశానికిగాని చేసే సైనిక సహాయాన్ని గురించి తాను చర్చలు జరుపలేదని ఆయన అన్నారు.

భారతదేశానికి ఎంతమొత్తం విదేశీమారకద్రవ్యం అవసరం అనే విషయంపై భారత ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు ఏకీభవిస్తామో లేదో చెప్పజాలనని శ్రీ మెహతా అన్నారు.

అందనాలు పూర్తయితే, ధనసేకరణకు గల ఆధారాలను గురించి చర్చలు ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు.

మెట్రో లో భారతదేశానికి మోటారు రంగం ఏ తీరానాలను సడలించి చేయగలదో డీన్‌రస్క్ తనతో చెప్పారని శ్రీ మెహతా అన్నారు.

## కడెం ప్రాజెక్టు రైతుల సభపై 'ఎ. సి.' దాడి

### అదిలాబాద్ జిల్లా ప్రజలను తనపైకి రెచ్చగొట్టే యత్నమని మంత్రి ఆరోపణ

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 25

అదిలాబాద్ జిల్లాలోని కడెం ప్రాజెక్టు ఆయకట్టు దారులు, గోదావరీ జలాలను తరలించటంపై ఇటీవల చేసిన తీర్మానం పూర్తిగా ముఖ్యమంత్రి కారణంగానే జరిగిందని రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

ఈ సమస్యపై ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు (శ్రీ తిమ్మారెడ్డి తీసుకున్న వైఖరిని విమర్శిస్తూ "ఈ విధమైన చౌక తరహా పద్ధతుల్లో ఆయన నాకు వ్యతిరేకంగా అదిలాబాద్ జిల్లాప్రజలను రెచ్చగొట్టలేరు" అని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

గోదావరి జలాల మళ్ళింపు, పూర్తిగా మానవతా దృష్టితో. గోదావరీ దెల్లాలోని పంటలను రక్షించేందుకు ముఖ్యంగా లక్షల టన్నుల ఆహార ధాన్యాన్ని ప్రజల, రందించే నిమిత్తగోదావరిజిల్లాలోని పంటలు ఎండిపోకుండా చూచేందుకు' జరిగిందని శ్రీ సుబ్బారెడ్డి వివరించారు.

కడెం ప్రాజెక్టుక్రింద ఆయకట్టు పూర్తిగా అభివృద్ధి చేయబడని కారణంగా ఆయకట్టు దారుల ప్రయోజనాలు భంగం కల్గదని ఆయన అన్నారు. ఆయకట్టు అభివృద్ధికాని కారణంగా ఉపయోగపడని నీరు మాత్రమే తరలింపబడింది అని ఆయన అన్నారు.

అదిలాబాద్ ప్రజల మనసుల్లో లేనిపోని అనుమానాలు, సందేహాలు కలిగే విధంగా ఆధార రహితమైన వరదమెత్త మాట్లాడుతుంటే ఊరుకుంటుందని శ్రీ తిమ్మారెడ్డికి శ్రీ సుబ్బారెడ్డి సలహా ఇచ్చారు. పొరపాటుగా మాతాజాక్షేయాలలో పాలుపంచుకునే దానికన్న శ్రీ తిమ్మారెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ అధినేతగా తమకు లేఖ వ్రాస్తే బాగుండేదని మంత్రి సుబ్బారెడ్డి అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఇటువంటి చౌక పద్ధతులద్వారా అదిలాబాద్ జిల్లా ప్రజలను నాపట్ల వ్యతిరేకంగా ఆయన రెచ్చగొట్టలేరని నాకు తెలుసు".

గోదావరికి వరదలువచ్చి సమస్యలు కడెం ప్రాజెక్టుకు నీటిని మళ్ళించి, కడెం ప్రాజెక్టు క్రింద ఆయకట్టును అభివృద్ధి చేసేందుకు తాను పథకాన్ని తయారు చేశానని మంత్రి అన్నారు.

అయితే ఈ పథకాన్ని ఎలక్ట్రిసిటీ బోర్డు అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావు బంధువులు వ్యతిరేకిస్తున్నారని ఆయన చెల్లడించారు.

## పోలీసు బ్యుంబంపై బందిపోట్ల దాడి

ఈటా, ఏప్రిల్ 26

ఉత్తరప్రదేశ్‌లోని ఈటా జిల్లా ఎదే గ్రామం పరిసరాల్లో పోలీసులు, బందిపోట్ల మధ్యన జరిగిన సంఘర్షణల్లో, బందిపోటు దొంగలలోని ఒకరు మరణించారని, మరి కొందరు గాయపడ్డారని తెలుస్తున్నది.

బందిపోటు దొంగల గాయపడిన పారిపోయారు. అయుధసామగ్రి కొందరికి పోలీసు స్వాధీనమైంది.

## ప్రాంతీయ భాషలలో చట్టాల తర్జుమా

### లోక్‌సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

సాధ్యమైనన్ని ప్రాంతీయ భాషలలో చట్టాలను తర్జుమా చేయాలని, అధికారభాషా కమిషన్‌కు తెలియ చేయబడిందని అస్సాం గుజరాతీ భాషలను తప్ప వివిధ ప్రాంతీయ భాషలలో చట్టాలను తయారుచేయటానికి ఆయా వ్యక్తులను నియమించడం జరిగిందని న్యాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ నేడు లోక్‌సభలో తెలియచేశారు.

శ్రీ యం. యస్ ద్వివేది ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఆయన, అస్సాం, గుజరాత్ భాషలలో చట్టాలను తయారుచేయటానికి వ్యక్తులను నియమించటానికి తగిన చర్యలు తీసుకోబడినాయని ఆయన అన్నారు. హిందీలో 10 చట్టాలను తర్జుమాచేయడం పూర్తిఅయిందనీ, ఇంకా 35 చట్టాలను తర్జుమా చేయవలసి వుందనీ, ఇంకా అని పూర్తికాలేదనీ ఆయనఅన్నారు.

మీరట్ రాష్ట్రంలో ప్రైవేటు వ్యక్తులు యూనివర్సిటీలు గల పాఠశాలల్లోని ఉపాధ్యాయులు జీతాలను, ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయుల జీతాలను సమానంగా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని రాష్ట్ర విద్యా మంత్రి చెప్పారు.

## కీలక పరిశ్రమల్లో విదేశి ప్రైవేటు పెట్టుబడులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

ఎరువుల పరిశ్రమేకాదుండా మన్ను కీలక పరిశ్రమలలో విదేశీ ప్రైవేటు పెట్టుబడి దారులకు స్థానం కల్పించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ అంశంపై రాబోయేటందుకు పార్లమెంటు వేళ్ళలో భారత ప్రభుత్వాని శ్రీమతి ఇందిరాగాంధి ఇంకా ఈ వారాంతంలో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది.

## మాస్కోలో భారత రాయబారిగా శ్రీవి. కె. ఆర్. వి. రావు?

న్యూఢిల్లీ ఏప్రిల్ 26

ప్రణాళికా సంఘ సభ్యులు శ్రీ వి. కె. ఆర్. వి. రావు మాస్కోలో భారత రాయబారిగా నియమించబడ నున్నారని తెలుస్తున్నది. ప్రస్తుతం మాస్కోలో వున్న భారత రాయబారి శ్రీ టి. యన్. కౌల్‌ను విదేశాంగ శాఖలో కామన్వెల్తు వ్యవహారాల కార్యదర్శిగా నియమించాలని ప్రధానమంత్రి ఆలోచిస్తున్నారని గూడా తెలుస్తున్నది.

పారిస్‌లోని భారత రాయబారి శ్రీ దాతేశ్వర దయాళ్‌ను, భారత విదేశాంగశాఖ కార్యదర్శిగా నియమిస్తారనిగూడా తెలుస్తున్నది.

సర్వాధ్యక్షుడు పదవినుండి వదలి పోవడం చేస్తున్న జనరల్ చౌధురి. వచ్చే నెల్లాంబులో తెనరాలోని భారత హైకమిషనరుగా నియమింపబడవచ్చునని గూడా తెలుస్తున్నది.

## అలారం గొలుసు లేని దుష్పలితం

### బొంబాయి ఎక్స్‌ప్రెస్ దుర్ఘటనపై లోక్‌సభలో పలువురి విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

బొంబాయి నుండి బెనారస్ వెళ్తున్న ఎక్స్‌ప్రెస్‌లో నిన్న జరిగిన దుర్ఘటనపై మాట్లాడుతూ, ఆ రైలులో అలారం గొలుసు వున్నట్లయితే ఈ ప్రమాదం జరిగివుండేది కాదనీ, ఒకవేళ ప్రమాదం జరిగినా ఇంతగా ప్రాణనష్టం జరిగేది కాదనివలువురు సభ్యులు నేడు లోక్‌సభలో అన్నారు.

నిన్న బొంబాయినుండి బెనారస్ వెళ్తున్న రైలుపెట్టెపు నిప్పు అంటుకున్న కారణంగా నల్గురు చనిపోవటం, 30 మందికి పైగా గాయపడటం పాఠకులకు విదితమే.

కొన్ని రైళ్ళలోనూ, కొన్నివిధాలలోనూ అలారం గొలుసులను లేకుండా చేయడాన్ని సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

దుర్వినియోగం చేయబడుతున్న కారణంగా తొలగించబడిన అన్ని సందర్భాలలోనూ, రైళ్ళు, ఇతర విధానాలలోనూ అలారం గొలుసులను తిరిగి ఏర్పాటు చేయటానికిప్రభుత్వంనిశ్చయించుకొన్నదనిరైల్వే శాఖామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడులోక్‌సభలో ప్రకటించారు.

## రైలు ప్రేలుళ్ళకు తమకు సంబంధంలేదని నాగనాయకులు

కోహిమా, ఏప్రిల్ 26

రాజ్యాన్య సరిహద్దు రైల్వేలో ఇటీవల జరిగిన విధ్వంసక చర్యలను ఖండిస్తూ అజ్ఞాత నాగనాయకులు భారత ప్రభుత్వ నాయకులకు టెలిగ్రాములు పంపారు.

నాగధామి ఫెడరల్ ప్రభుత్వం అని చెప్పబడుతున్న దానిలో హోం మంత్రి పేరున వలామణి అవుతున్న అజ్ఞాత నాగనాయకుడు డి రెన్ కోబా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి, అస్సాం ముఖ్యమంత్రి శాంతి సంఘ సభ్యుడూనైన శ్రీ బి. పి. దాలి హోకు టెలిగ్రాములు పంపుతూ, ఇటీవలి రైలు ప్రమాదానికి వెనుక అజ్ఞాత నాగ నాయకులు చేయి వున్నదనే ఆరోపణ 'ఆధారరహితం' అని పేర్కొన్నారు.

పొరపాటు హెచ్చరికలిచ్చే ఈ విధ్వంసక చర్యలను తీవ్రంగా మా ప్రభుత్వం నిరసిస్తున్నదని అజ్ఞాత నాగనాయకులు తాను పంపిన టెలిగ్రాములో పేర్కొన్నారు. ఆ ప్రమాదాల్లో మరణించిన, గాయపడిన వారి కుటుంబాలకు తాము హృదయపూర్వక సానుభూ

# ఆహార స్వయంసమృద్ధి సాధించలేక అమెరికాకు భారతప్రభుత్వ లొంగుబాటు

## చీమలవాగుపల్లి సభలో రాష్ట్రకమ్యూనిస్టు నాయకులు శ్రీ నల్లమల గిరిప్రసాదరావు ప్రసంగం

చీమలవాగుపల్లి, ఏప్రిల్ 23

పదెనిమిది సంవత్సరాల దీర్ఘకాలంలో ఆహార స్వయం సమృద్ధి సాధించలేక మన ప్రభుత్వం అమెరికా షరతులకు లొంగి పోయి మన స్వతంత్ర విధానాలకే ముప్పుతెస్తూందనీ, దీనికి వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనచేసి ఈ దివాళాకోరు విధానాలను మార్పించాలనీ రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ నల్లమల గిరి ప్రసాదరావు ఇక్కడ జరిగిన బహిరంగసభలో అన్నారు.

అనంతపురంజిల్లా తాడిపత్రి తాలూకా చీమలవాగుపల్లెలో తాలూకా కమ్యూనిస్టు సమితి జనవరిబాడీ సమావేశం తాలూకా పార్టీ నాయకులు శ్రీ అశ్వత్థనారాయణరెడ్డి అధ్యక్షతన యీనెల 14 వ తేదీన జరిగింది.

సమావేశంలో రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్ సభ్యుడు, శ్రీ యస్. గిరిప్రసాదరావు జాతీయ అంతర్జాతీయ రాజకీయాల గురించి రిపోర్టు యిచ్చారు. కమ్యూనిస్టు కార్యక్రమం గురించి వివరించారు. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ముఖ్య నాయకులలో వచ్చిన రాజకీయ మార్పుల గురించి వివరించారు.

ముఖ్యంగా పాకిస్తాన్ చైనా, రష్యా, పట్ల వారి వైఖరులలో మార్పులు వచ్చినవని అన్నారు. అయితే ఈ రాజకీయ మార్పుల గురించి చాలా జాగ్రత్తగా అంచనా వేయాలనీ, వారు పూర్తిగా మారిపోయారనుకోవడం వాస్తవం కాదని అన్నారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి (యం. యల్.ఎ) మాట్లాడుతూ అనంతపురంలో మే 1 తేదీన జరుగనున్న రాయలసీమ ఋణవిమోచన మహాసభ ప్రాముఖ్యత గురించి వివరించారు. దానికి ప్రజలను యితరపార్టీలను సమీకరించడానికి అనుసరించవలసిన పద్ధతులు గురించి వివరించారు.

రాత్రి యాడికలో కమ్యూనిస్టుపార్టీ బహిరంగసభ జరిగింది. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వెంగమనాయుడు అధ్యక్షత వహించారు, సభకు 800 మంది ప్రజలు హాజరైనారు.

చీమల వాగుపల్లె గ్రామ కమ్యూనిస్టుశాఖ వారు తిప్పారెడ్డిపల్లె, యాడికలో పూలేగింపు చేశారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి రాయలసీమలో యేదో ఒక ప్రాంతంలో కరువు వస్తూ నే వుంటున్నదనీ, ఈ ప్రాంతానికి ప్రభుత్వం తగినంత డబ్బు కేటాయించి శాశ్వత కరువు నివారణకు తోడ్పడంలేదనీ, అందుకుగాను ప్రజలు అన్ని పార్టీలు గూడా నిరసన తెలుపుతున్నాయనీ అన్నారు. వుదాహరణకు అనంతపురంజిల్లా పరిషత్ సమావేశంలో కాంగ్రెస్ కానక సభ్యులు చేసిన విమర్శ. అఖిపరు తాము రాజీనామాలు పెట్టి శాశ్వత కరువు నివారణకు కృషి చేస్తామని హెచ్చరిక చేసినట్లు తెలిపారు.

వెనుకబడిన రాయలసీమకు ప్రభుత్వ బడ్జెట్‌లో కేటాయింపులు తక్కువగా వున్నవనీ, అదే సమయంలో అభివృద్ధి చెందిన కృష్ణా గోదావరి వగైరా జిల్లాలకు ఎక్కువ డబ్బు కేటాయించుతూందనీ ఏ పద్దులలో యెంత మొత్తాలు కేటాయించినది వివరంగా తెలియజేశారు. వెనుకబడిన ప్రాంతానికి ప్రాముఖ్యత యివ్వడం లేదని తాము అసెంబ్లీలో ఎంతచెప్పినా ప్రభుత్వం విన లేదనీ, కనుక ప్రజలు ప్రత్యామ్నాయాలు యిందుకు తగిన ఆందోళన చేయాలని విజ్ఞప్తి చేశారు.

తరువాత శ్రీ నల్లమలగిరి ప్రసాద్ ఇలా అన్నారు:

"దేశంలో యిప్పటికి మూడు పంచవర్ష ప్రణాళికలు ముగిసిపోయినాయి. కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయబడినాయి. ప్రణాళికలఖర్చుకనిపుణులుసెంచారు.పనులు చేశారు. కాని దేశం అర్థికంగా ముందుకు పోలేదు, ప్రజల జీవనస్థాయి పడిపోయింది. పన్నులభారం మాత్రం పెరిగిపోయింది. చేసుకొన్న ప్రణాళికలు అనుకొన్న మేరకైనా సాధించలేదు. 18 సంవత్సరాలయినా. మనం ఆహార విషయంలో స్వయం సమృద్ధిని సాధించలేకపోయాం. ఫలితం అమెరికా నుండి ధాన్యం దిగుమతి చేసుకోవలసి రావడం. పి. యల్. 480 క్రింద వారుపెట్టిన షరతులకు లొంగిపోయి మనదేశ స్వతంత్ర విధానాలు అర్థిక్వాని కే ప్రమాదమేర్పడే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనచేసి ప్రభుత్వ దివాళాకోరు పద్ధతులను మార్పించుటకు తీవ్రమైన కృషి చెయ్యాలన్నారు.

ఇందుకు ప్రజలంతా బద్ధమై అంతోళన గావించాలని చెప్పారు. తర్వాత దేశరక్షణ ప్రజలు దేశరక్షకోసం ఎలా పోరాడి విజయం సాధించుకున్నదీ, బెంగాల్, బీహారు, రాజస్థాన్‌లలో చేసిన బంద్ పుస్యాలు, వాటిని అణచడానికి ప్రభుత్వం అనుసరించిన దమనకాండనుమివరించారు.దేశరక్షణపేరుతో అరెస్టులు గావించడం, బ్లాక్ మార్కెట్ దారులను మాత్రం ముద్దుగా చూడడం ఇదేనా దేశరక్షణ అని ప్రశ్నించారు. డిటెన్షన్‌లో యింకా వేలాదిమంది రైతు, కార్మిక నాయకులను అట్టేపెట్టారనీ, వారు ఎవరి ఏజంట్లువారని భారతదేశ పౌరులు మాత్రమేనని అన్నారు. వెంటనే విడుదల చెయ్యాలని కోరారు.

రాయలసీమ ఋణవిమోచన మహాసభ జరిగినంతనే కరువు పరిష్కారం కాదనీ, యిది వొక మొదటి అడుగుగా భావించాలనీ, అందులో సమస్యలను చర్చించి కార్యక్రమం రూపొందించుకొని తర్వాత ప్రభుత్వం అమలుజరపడానికి పూనుకొనేంత వరకు ప్రజలు విశ్రమించకుండా ఐక్యతతో ఆందోళనచెయ్యాలని కోరారు.

ఏ సమస్యనుకూడా ఈ ప్రభుత్వం తనంతట తానుగా పరిష్కరించినది ఒక్కటీ లేదని వుదాహరణలతో చూపించారు.తర్వాత వందన సమర్పణతో సభ ముగిసింది.

## క్రికెట్ ఆటలో శిక్షణ

### విజయవాడలో కృషి

విజయవాడ, ఏప్రిల్ 24

విజయవాడలో యువకులకు క్రికెట్ ఆటలో శిక్షణ యిచ్చేందుకు ఒక కోచింగ్ కాంపును యేర్పాటుచేసే విషయంలో తాను శక్తివంచనలేకుండా కృషినియగలనని రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ ఎం.ఆర్. అప్పారావు నేటి సాయంత్రం గాంధీనగర్ క్రికెట్ క్లబ్ వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ ప్రకటించారు.

క్రికెట్ క్లబ్ ఉపాధ్యక్షులు డాక్టరు డి. మోహన్‌దాసు మంత్రికి స్వాగత పత్రం సమర్పించారు.

శ్రీ అప్పారావు తమ ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. అంతర్జాతీయ ప్రఖ్యాతి గాంచిన క్రీడాకారులను పిలిపించి వివిధ ఆటలలో కాలేజీ స్థాయిలోను హైస్కూలు స్థాయిలోనూ శిక్షణ యిప్పించడానికి కృషి జరుగుతున్నదన్నారు.

హైదరాబాదులో 40 లక్షల ఖర్చుతో నిర్మించిన ఫతేమైదాన్‌మాదిరిగానే ఇందోర్ గేమ్సు నిమిత్తం 12 లక్షల రూపాయల వ్యయంతో మరొక స్టేడియమును నిర్మించదలచినట్లుగా ఆయన ప్రకటించారు.

ప్రతి జిల్లాలోనూ స్టేడియములు నిర్మించదలచినట్లుగా ఆయన చెప్పారు. విజయవాడలోని స్టేడియమును స్థానిక క్రీడాకారులు క్రీడలయందు అభిమానము కలవారు సద్వినియోగము చేసుకోవాలని ఆయన కోరారు.

కార్యదర్శి డాక్టరు అవనిగడ్డ గోవింద రాజులు మాట్లాడుతూ తమ క్లబ్ తరపున క్రికెట్ కోచింగు క్యాంపు నిర్వహించబడున్నదనీ ప్రభుత్వం తగిన సహాయం చేయవలసిందనీ కోరారు. క్రికెట్ అసోసియేషన్ అఫిలియేషన్ కోసం ప్రయత్నిస్తున్నామని, క్లబ్‌ను రిజిష్టరు చేయించామనిన్నీ ఆయన పేర్కొన్నారు. ఉదాసీనులైన క్రీడాభిమానులు తమకు ప్రోత్సాహము కలుగజేయవలదని విజ్ఞప్తి చేశారు. మంత్రిగారు తమ క్లబ్‌పట్ల ఆదరణతో వార్షికోత్సవమునకు విచ్చేసినందులకు కృతజ్ఞత తెలిపారు.

శ్రీ పి. హరనాథరావు ప్రముఖులవద్ద నుండి వచ్చిన సందేశాలను చదివారు.

## భీమవరంలో కొక్కో ఛాంపియన్‌షిప్ పోటీలు

భీమవరం, ఏప్రిల్ 25

పశ్చిమ గోదావరిజిల్లా భీమవరంలో 1966 మేనెల 6 నుండి 8 వరకు కొక్కో ఛాంపియన్‌షిప్ పోటీలు జరుపబడతాయి.

మహారాష్ట్రలోని కరాడ్‌లో మే 19 నుండి 22 వరకు జరిగే జాతీయ కొక్కో ఛాంపియన్‌షిప్పు పోటీలో ఆంధ్రప్రదేశ్ నుండి పాల్గొనేట్టి యం.పుడుపల టీమును ఆదుగార్పను ఇక్కడే ఎన్నుకోడం జరుగుతుంది. పోటీలో పాల్గొనేవారు ఏప్రిల్ 30 లోగా కె. రాజారాజు' ఫిజికల్ డైరెక్టరు, డబ్ల్యు. జి. బి. కళాశాల, భీమవరం, వద్దకు పశ్చిమ గోదావరిజిల్లా నివసించుచు తమ ఎంట్రీలను పంపాలి.

1966 మే 6 న ఉదయం గం. 9.00 నుండి గం. 12.00 వరకు భీమవరంలో ఆంధ్రప్రదేశ్ కొక్కోసంఘం రిఫరీ పరీక్షలు జరుపుతుంది. రిఫరీ పరీక్షలో పాల్గొనేవారు ముందుగా ఆంధ్రప్రదేశ్ కొక్కోసంఘ కార్యదర్శి శ్రీ వి. సీతారామస్వామి 3-5-1137/1 రాంకోటి, హైద్రాబాదు తెలియపరచి, పరీక్ష కేంద్రంవద్దకు సరిలంలో హాజరవాలి.

## ఇరిగేషన్ కన్‌సర్వెన్సీ సబార్డినేట్ల సంఘ 15 వ వార్షికోత్సవం

విజయవాడ, ఏప్రిల్ 25

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్సు శాఖ ఇరిగేషన్ కన్‌సర్వెన్సీ సబార్డినేట్ల సంఘ 15 వ వార్షికోత్సవం నిన్న యిక్కడ జరిగింది.

కృష్ణా స్పెషల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఎస్. రామచంద్రరావు సభకు అధ్యక్షత వహించారు.

కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ కె. ఎల్. రావు సంఘభవనానికి శంకుస్థాపన చేశారు.

కృష్ణా తూర్పుడివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ వి. వెంకన్న జండా ఎగురవేశారు.

ప్రస్తుతం లభ్యమౌతున్న నీటిని చాలా జాగ్రత్తగాను, పొదుపుగాను వాడుకోవాలనీ, పబ్లిక్‌వర్క్సు శాఖ ఉద్యోగు లందరు స్వంతంగా ఆలోచించాలనీ భవనానికి శంకుస్థాపనచేస్తూ శ్రీ కె. యల్. రావు సలహా యిచ్చారు.

ఇఱ్ఱాయిల్‌లో ఘూడులకు నీటిని చాలా పొదుపుగా వాడతారనీ, అందుచేత మనం ఇఱ్ఱాయిల్‌ను అచర్యంగా తీసుకోవాలనీ చెప్పారు. సోషలిస్టు సమానా విధానానికి అనుగుణంగా సంఘంపేరును ఇరిగేషన్ కన్‌సర్వెన్సీ అసిస్టెంట్సు అసోసియేషన్ అని మార్చాలని రావు సూచించారు. సంఘ భవన నిర్మాణానికి కొంత నిధి యిస్తానికి సహాయ పడతానని చెప్పారు.

ఒకవైపున మనదేశాన్ని శత్రువులు దెబ్బ తీస్తున్నారనీ, రెండవ వైపున ఆహార సమస్య ఎదురైందనీ. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ పై సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలనీ ప్రారంభోపన్యాసంలో ఎగ్జిక్యూటివు ఇంజనీరు శ్రీ ఎ. రామచంద్రరావు చెప్పారు. పబ్లిక్‌వర్క్సు శాఖలోని ప్రతి ఉద్యోగి పంటభూములకు సకాలంలో నీరు విడిచిపెట్టి, మంచి పంటలు పండడానికి తోడ్పడాలనీ, అదే సమయంలో నీటిని ఏమాత్రం వృధా చెయ్యరాదనీ చెప్పారు.

తర్వాత అహ్వానసంఘ కార్యదర్శి శ్రీ వై. వి.నారాయణ సంఘం ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేసి, కార్యదర్శి నివేదిక సమర్పించారు.

సభాప్రారంభంలో అహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ ఎ. శివానందశర్మ అతిథులకు స్వాగతం చెప్పారు.

## విజయవాడలో బీదలకు అన్నదానం

విజయవాడ, ఏప్రిల్ 25

ఆటోమోటివ్ మాన్యుఫాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీవారు నిన్న సుమారు వెయ్యి మందినిపేదవారికి, పిల్లలకు అన్నదానంచేశారు.

## విజయవాడ 25 వ వార్డుకు మంచినీటి సౌకర్యం

### కల్పించాలని శ్రీ కె. యల్ రావుకు మెమొరాండం

విజయవాడ, ఏప్రిల్ 24

విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీ యస్. అప్పారావు కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ కె. యల్. రావుకు నేడు ఒక మెమొరాండం సమర్పించారు. అందులో యిలా వుంది:

విజయవాడ పూర్వపైపు చివర 25 వ వార్డులోని దుర్గాఅగ్రహారం, శీతారాంపురం సూర్యారావు పేటలలో పన్నెండు వేల మంది జనాభా నివసిస్తూ వున్నారు. వీరికి చాలా కాలంనుండి మంచినీటి సప్లయి లేదు. 1964 ఆగస్టులో 12 అంగుళాల మెయిను వేసి మూడవరం వరకూతీసుకువెళ్ళిన తర్వాత నీటికొరత కొంత తగ్గినది. కాని దిగువ వీధులలో సబ్ మెయినులు లేనందున నీరు వున్నా నీటి కొరత అలాగే వున్నది. 1963 లో కొన్ని వీధులకు, 1964-65 లో కొన్ని వీధులకు సబ్‌మెయిన్ వేయవలసినదిగా తీర్మానాలుచేసి సూపరింటెండింగు, యింజనీరు, పబ్లిక్‌వర్క్సు శాఖ ఉద్యోగు లందరు స్వంతంగా ఆలోచించాలనీ భవనానికి శంకుస్థాపనచేస్తూ శ్రీ కె. యల్. రావు సలహా యిచ్చారు.

1. మల్లెల శ్రీరామమూర్తి వీధి, 2. వీర హనుమానిరంగారావు వీధి, 3. వారణాసివారి వీధి, 4. అయినవోలువారి వీధి, 5. బాపరాంవారి వీధి, 6. బాపరాలవారి వీధికి తూర్పు వైపు వీధి (జవహర్‌లాల్‌నెహ్రూ వీధి)లలో సబ్ మెయిన్ లు వేయించాలి. 3-12-63 న నెం. 1579 తీర్మానంలో దుర్గయ్య వీధి, డాక్టరు అప్పమాంబవీధి, కాదేపల్లివారి వీధి, గోవిందరాజులునాయుడు వీధి ఎవరి భాగాన శీతారాంపురంవీధిలో నివసించే ప్రజలు పైపునైనుకు అడ్డు ఇర్పుగా నగం డబ్బు 6,750 లు మున్సిపాలిటీకి చెల్లిస్తామనివ్రాసి యిచ్చినారు. అందుచేత పై ప్రదేశాలలో సబ్ మెయినులను వేయించి ప్రజలకు నీళ్ళ యిబ్బందులను తొలగించవలసిందిగా కోరుతున్నాను.

1964 వ సంవత్సరంలోచేసిన 12 అంగుళాల మెయినునుండి దోయపాటివారి మెయినుకు' ఇంగ్లీషు అక్షరం టి అకారంలో వుండే పైపులు కలపాలి ఏలూరురోడ్డులో రెండు టి పైపులు కలుపుటవల్ల నీటిసప్లయి బాగా యున్నది.

సబ్ మెయిన్స్ వేయుటకు జి. బి. పైపుల సప్లయిలేదని చెప్పనందువలన ఆర్. సి. పైప్సు వేయుటకు పర్మిషన్ యిప్పించవలసినదిగా సూపరింటెండెంటు యింజనీరు, పబ్లిక్ హెల్తు యిన్సు సర్కిలు, గుంటూరు వారికి 22-1-66 వ తేదీన విజయవాడ మునిసిపల్ చైర్మనుగారిద్వారా లెటరు వ్రాయుట జరిగినది. రెండింటికి సమాధానము రాలేదు. తక్కువ ఖర్చుతో ఆర్. సి. పైపులు వేయుటకు అనుమతించాలి.

తెనాలి సైనిక ఆర్ బిట్రాన్ పర్వతకొనను గ్రుద్దుకొనిన పరితంగా 5 గురు మృతి చెందారు.

# ఆదిలాబాద్ జిల్లాలో గోండురైతులపై ఫారెస్టుశాఖ కేసులు

## తరతరాలుగా కష్టించి సాగుచేసిన భూములనుండి రైతులను వెళ్లగొట్టడానికి నిర్బంధకాండ

(విశాలాంధ్ర విలేకరి)

కాగజ్‌నగర్ ఏప్రిల్ 23

అనిఫాబాదురాయాకాలో గోండురైతులపై పారెస్టు భూము లాక్రమించుకూ అడవిని కొట్టుచున్నారని జంగ్లాత్ అమీన్ శ్రీజితేంద్ర, న్యాయశాఖ అమీన్, ఇద్దరు చౌకీదార్ల నాయకత్వాన 24 టి. హెచ్. 'నెఱిస్ల క్రింద వించుపల్లి గోయిగాం ఒక గ్రామం గోండు రైతులపై కేసు బనాయించి కోర్టులో కేసు పెట్టారు. ఆ కేసు ఏప్రిల్ 21 తారీఖున అనిపాబాద్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో విచారించి చించుపల్లి గ్రామ నివాసి పటేల్ హృదయరావైన శ్రీపతి గోదుబాయికి రు. 300/- జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో 6 వారాల జైలు శిక్ష విధించారు.

మరో ఇద్దరి రైతులకు రెండు మాసముల పొట్టుగ జైలు శిక్షలు విధించుకూ తీర్పు నిచ్చారు.

ఇంతపూర్వం "వాంకిడి" బ్లాకులోని గ్రామాల రైతులపై ఇదేవిధంగా జంగ్లాత్ చాంప్లు కోర్టులో కేసులు పెట్టారు. అప్పుడు మాడా 20 మంది రైతులకు బర్కొర్కరిక్రింద మాసములు పొట్టుగ శిక్షలువిధించారు.

ఫారెస్టు వారు అడవుల పేరుగోండు రైతులపై జరిపే ఈవిధమైన నియంతృత్వాన్ని ఖండిస్తూ ఆదిలాబాదుజిల్లా రైతు సంఘ ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శులు శ్రీ వి.సత్యయ్య, శ్రీ యం. తిరుపతిరావుగారలు తీవ్రవిధంగా ప్రకటిస్తున్నారు:

"అదిలాబాదు జిల్లాలో 100 కి 95 పంతులు గోండు ప్రజలు ఉంటారు. ఆ గోండు ప్రజలు అడవి వాసుల కాలంనుండి బాగా నిర్వాసిత ప్రాంతాలైన అరణ్యాలలో, కొండలలో పూరిగుడిసెలలో ఉంటూ జీవ్యాధ నివారణకై కందమూలాలు భక్షించుకూ పూరిగుడిసెలలో జీవించే నిరుపేదప్రజలు 1946 - 48 సం॥ మధ్యగోండులను దుష్టపట్టాలన్న నైజాం నవాబు మైళాదికర్యత్వాలను తొలగొట్టి, గోండు ప్రజల హక్కులను సంరక్షణకు త్యాగాలుచేసి వీరపురాణాలు పొందిన 300 మంది వీరులను, వారి నాయకుడైన కుమురం భీముడును, అ వీరుల అశయాలను జవుడిప్పుడే గోండు ప్రజలు మరువలేదు.

అ అమరవీరుల గ్రామాల పరిసర ప్రాంతాల్లోనే జంగ్లాత్‌వారలు జరిపే దౌర్జన్యాలు గత 8, 9 మాసాలనుండి విపరీతమయ్యాయి.

నిస్సారమైన భూములను దీర్ఘకాలం నుండి కష్టపడి సాగుచేస్తూ సారవంతమైన స్థితికి తెచ్చిన గోండురైతుల భూములలో వారి పట్టాభూములలో నైతం "బాంబరీ టైగర్లు" వేసి "అడవికొట్టి పారెస్టును అక్రమించారా" నన్న నేరాలు ఆరోపించుతున్నారు. తిండిని, సుజ్ఞబలేనివేదగోండుప్రజలను ఈ జంగ్లాత్‌వారు అంచాలు అడిగి ఇచ్చినవారలను మన్నించుకూ లేనివారు దండించుతున్నారు. రెండురోజులకు ఒకపూట తిండి దొరుకుతేనే పండుగ మహిమగ భావించే ఆ నిరుపేదలను ఈ ఫారెస్టువారుల వందలాని రూపాయల లంచాల డిమాండ్ చేస్తే, తనిరుపేదలు ఇవ్వలేనిస్థితిలో ఉండటం అందుచే వారిని కోర్టుల కెక్కించి జరిమానాలు వేయించి వారి ద్వారా శిక్షలు ఇప్పించడం జరుగుతున్నది.

అదిలాబాదోత్సవత్తిపై సాగుకు లాయకైన ప్రతి అంగుళం భూమినిహూడా విడువకుండా సాగుచేయాలని "డై కిసాన్" అంటూ రైతును ప్రోత్సహించవలసిన ఒకవైపు ప్రభుత్వం చెబుతున్నది, కాని మరొకవైపు కొన్నితరాలు కష్టపడి సాగులోకి తెచ్చిన భూములలో సాగుచేసుకోనీయకుండా వెళ్ళగొడుతున్నారు. తన రక్తాన్ని చెమటగామార్చి కష్టించేవారిని పీడించుకొని తింటున్నారు. పాపున ప్రభుత్వంవారు గోండు ప్రజలకు జరిగే ఈ అన్యాయాన్ని అరికట్టి, అధికారోత్పత్తికి అవరోధం కల్పించి ఏజెన్సీ ప్రాంతపు పారెస్టువారిపై ముఖ్యంగా అదిలాబాదుజిల్లా పారెస్టువారిపై తగువర్య తీసుకోవాలని కోరుతున్నాను.

# ఒప్పందానికి విరుద్ధంగా సర్వారాయ జౌళిమిల్లు యజమానుల చర్యలు

## పనినుండి 58 మంది కార్మికుల నిలుపుదల

కాకినాడ, ఏప్రిల్ 25

కాకినాడలోని సర్వారాయ జౌళిమిల్లు కార్మిక సంఘాధ్యక్షులు, శ్రీ సి. వి. కె. రావు ప్రధాన కార్యదర్శి శ్రీ పెద్దా సుబ్బారావు యిచ్చింది ప్రకటన చేస్తున్నారు:

"మిల్లులో 19 రోజులుగా జరిగిన కార్మికుల సమ్మె పరిష్కారానికి కార్మికమంత్రి శ్రీ వి. వి. గుర్తమూర్తి కలగచేసుగాని తగు కృషిచేశారు. కార్మికుల కోర్కెలు పారిశ్రామిక కోర్టుకు పంపబడాయని లొంగింపులుంటాయని చెప్పారు.

కార్మికమంత్రి చేసిన విజ్ఞప్తిని లక్షగుణంగా కార్మికులు తమ సమ్మె విరమించుకొని, పనులలోకి వెళ్ళారు.

ఒప్పందం జరిగిన రెండు రోజులతర్వాత నుండే మేనేజిమెంటు కార్మికులపట్ల కక్ష సాధించే విధానాన్ని తృణీకార రోరజిని చేబట్టి. రెండు బాయిలరులో 20 మంది కార్మికులను ఒకసారి, 22 కార్మికులను మరొకసారి పనులనుండి తీసివేశారు. మిల్లు మేనేజిమెంటు జడ్జి, ప్రాసిక్యూటరు పాత్రలను తానే నిర్వహిస్తోంది. గత సంవత్సరకాలంలోను యింతవరకు మొత్తం 58మంది కార్మికులను పనులనుండి తొలగించి, పారిశ్రామిక సరాదాను తిరిగి రెచ్చగొడుతోంది. ప్రభుత్వ కృషిని విఫలం చేయడమే కాకుండా, కార్మికుల జీవనాధారం పోగొట్టడానికికూడా పూనుకుంది.

సస్పెండు చేయబడిన, తొలగింపబడిన వారిలో కార్మిక సంఘ, ఉద్యోగుల, సంఘ కార్యవర్గులు యిద్దరూ రెండు సంఘాలలోని ముఖ్య నాయకులు ఇటీవల, జరిగిన సమ్మెకు నాయకత్వం వహించినవారు అందరూ వున్నారు. వారందరూ ఎంతోకాలం నుండి సర్వీసులో ఉన్నవారే.

గత సంవత్సర కాలంనుండే సర్వారాయ జౌళిమిల్లు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను అనేకసార్లు ప్రభుత్వ దృష్టికితీసుకు వెళ్ళడం జరిగింది. కాని ప్రభుత్వం పట్టివర్య తీసుకోలేదు. పర్యవసానంగా పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం కార్మికులు సమ్మెకు పూనుకోవలసివచ్చింది.

చివరికి ప్రభుత్వం కలగజేసుకుని వివాదాన్ని పరిష్కారం చేసినా, కార్మికులపట్ల మిల్లు యజమానులు అవలంబించే కక్ష సాధింపు పద్ధతివల్ల తృణీకార విధానంవల్ల తిరిగి సంక్షోభం ప్రారంభమైంది.

వెంటనే కార్మిక మంత్రి పరిస్థితుల తీవ్రత గుర్తించి కలగచేసుకుని వివాదాన్ని పరిష్కరిస్తారని ఆశిస్తున్నాం. సర్వారాయ జౌళిమిల్లు కార్మికుల పోరాటానికి అన్ని సోదర ట్రేడ్ యూనియన్లు సహకారం అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

## రాజులపాలెం యువజన పరోపకార సంఘ వార్షికోత్సవం

కొత్తపేట, ఏప్రిల్ 25

తూర్పుగోదావరిజిల్లా కొత్తపేటతాలూకా రాజులపాలెం యువజన పరోపకారసంఘం తన తృతీయ వార్షికోత్సవాన్ని యీ నెల 20 న ఉత్సాహపూరిత వాతావరణంలో జరుపుకొన్నది. కార్యదర్శి నివేదిక చర్చల అనంతరం సూతన కార్యవర్గమునకు శ్రీయుతులు పుయ్యూరి వెంకట్రాజు (అధ్యక్షులు), పేరిపల్ల చినసత్యనారాయణరాజు (ఉపాధ్యక్షులు) పుయ్యూరి లక్ష్మీపతిరాజు (కార్యదర్శి), పరిపెల్ల సత్యనారాయణరాజు, పుయ్యూరి గంగరాజు, పేరిపల్ల సత్యనారాయణరాజు సభ్యులు)గార్లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

అనంతరం బహిరంగసభ జరిగింది. స్థానిక సర్పంచ్ శ్రీ పుయ్యూరి సూర్యనారాయణరాజు సభకు అధ్యక్షత వహించారు. ప్రారంభంలో శ్రీ లక్ష్మీపతిరాజు సభికులపజ్ఞన అధ్యక్షుని, (జిల్లా కమ్యూనిస్టు నాయకుడు) శ్రీ మూర్తిపూడి సూర్యనారాయణ, యువజనసంఘ కార్యకర్త టి. హెచ్. వి. కృష్ణయ్యగార్లను వేదికపైకి ఆహ్వానించారు.

మొదట శ్రీ కృష్ణయ్య ప్రసంగిస్తూ యువజనోద్యమాన్ని క్లుప్తంగా వివరించారు. ప్రభుత్వ ప్రణాళికలు యువజనులను ప్రోత్సాహ పరిచేవిగా లేవన్నారు. గత డిశంబరులో పుదుచ్చేరిలో జరిగిన అఖిల భారత యువజనసమాఖ్యచేసిన నిర్ణయాలను వివరించారు. దవళేశ్వరంవద్ద బ్యారేజిని నిర్మించాలని యువజనసంఘంచేసిన ఆందోళనలో భాగంగా జిల్లాలో మొట్టమొదటి అ సమస్యపై అఖిలపక్ష సభను ఏర్పాటు చేసిన యువజన పరోపకారసంఘ కృషిని గుర్తుచేశారు.

శ్రీ మూర్తిపూడి ప్రసంగిస్తూ యువజనులలో అవిద్య నిర్మూలించాల్సిన అన్నారు. అన్నిటిలోను అదర్శవంతంగావుంటూ యువజనులు పురోగమించాలని ఉద్బోధించారు. తృతీయ వార్షికోత్సవాన్ని జరుపుకొంటున్న యువజన పరోపకార సంఘానికి తమ శుభాకాంక్షలు తెలిపారు. అనంతర శ్రీ నంబూరి వెంకటసుబ్బరావుగారు (వి. యస్.సి. విద్యార్థి) స్థానిక సంఘంలోని కొట్టిపాటి బలీశ్వరమును సరిగా చూడవలాని చైతన్యవంతంగా పుండాలని కోరారు.

దవళేశ్వరంవద్ద బ్యారేజి నిర్మించుటలో జాగుచేయరాదని, బ్యారేజి నిర్మాణం పూర్తయే వర్యంతం 'నీటివిడుదే' లేకుండా ప్రస్తుతమున్న అనకట్టను వెంటనే పటిష్టపరచుట చేయాలని, విశాఖపట్టణంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పాలని, పారిశ్రామికంగా వెనుకబడివున్న ఆంధ్రదేశంలో తగు పరిశ్రమలు నెలకొల్పడానికి కేంద్రం పూనుకోవాలని, విచక్షణలో వెంటనే యుద్ధ విరమణ జరగాలని జెనీవా ఒప్పందం

## మేడే రోజున ఆకలియాత్ర సన్నాహాలు

### ఆదోనిలో

ఆదోని, ఏప్రిల్ 22

మే దినోత్సవాన్ని ఆకలి యాత్రగా జరపడానికి ఆదోని పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యక్రమం తీసుకుంది. టౌను కమిటి సభ్యులు అహా పేటలకు బాధ్యులుగా నిర్ణయించబడిన సన్నాహా లు ప్రారంభించారు. ఆ ప్రకారంగా తమాషా 'మే' డేను కరువు నివారణ దినంగా జరపాలని, పెద్ద ఎత్తున రైతులు, హమాలీలతో సంయుక్తంగా కార్మికులు ఆకలియాత్ర జరపాలని నిర్ణయం తీసుకొని వివిధ పేటల్లో కృషి చేస్తున్నారు.

జిల్లా రైతుసంఘాధ్యక్షులు వై. స్వామిరెడ్డి ప్రత్యేకంగా యిచ్చిరపుండి కృషి చేస్తున్నారు. రైతుపేటలైన లంగరు భావిపేట, కార్‌వాన్‌పేట, కౌదాలుపేట, బోయగేరి, శుక్రవారపుపేటల్లో సభలుపెట్టి పట్టణ సమస్యలైన శ్రీ కె, అంజనేయులు: నేటి ప్రధాన సమస్యలమీద శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి రాయలసీమశాశ్వతఋణవిమోచనమహాసభ ప్రాముఖ్యత గురించి కర్నూలు జిల్లాలో ఏయే చోట్ల ఎలాంటి పరిస్థితులు వున్నవీ, ఆదోని ఫిర్కా గ్రామాల రైతుల తక్షణ సమస్యలు ఏమిటి? మున్నగువాటి గురించి శ్రీ స్వామిరెడ్డి వివరిస్తున్నారు.

మిగతా పేటలలో అనగా గొళిపేట, సదాశివపేట, మున్సిపల్ వర్కర్సుకాలనీ లేబరుకాలనీ, నల్లగేటు, పెదమాదిగేరి, హాలగేరి, కట్లకాలి, పర్వతాపురంచోట్ల వీధి మీటింగులుపెట్టి ప్రజలకు సమస్యలను వివరించారు. యీ మీటింగులలో శ్రీ స్వామిరెడ్డి, శ్రీ అంజనేయులు, ఎన్. రామచంద్రారెడ్డిగార్లు ఉపన్యసించారు.

ప్రధానమైన 5 కోర్కెలు. (1) లక్ష జనాభాకు మించినా చట్టబద్ధ రేషనింగు పెట్టలేదు. తాత్కాలికంగానైనా ఇన్‌ఫార్మల్ రేషనింగ్ ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి పంచాలి. (2) చౌరీచాలని జీతాలతో, నిరుద్యోగంతో బాధపడుతున్న యీపరిస్థితులలో, మసలివారికి గంజికేంద్రాలు పెట్టాలి. (3) వర్షాభావంవలన పంటలు పండనందున తగినంత ముడిసరుకు లేకపోవడం వలన ఫ్యాక్టరీలు మూతపడి నిరుద్యోగ కార్మిక సంఖ్య పెరుగుతున్నది. వారికి పనులు కల్పించు నిమిత్తం నల్లచెరువునుండి యల్లమ్మదరిదవరకు రోడ్డును, పర

# రేడియో

## గురువారం ఏప్రిల్ 28

శక 1888 ★ వైశాఖ 8

### విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-30 వందేమాతరం, భక్తి రంజని; 6-35 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 వి. రిలే; 7-30 శారదా రామనాథన్; 7-45 సంగీత కిక; 8-00 అం. వా; 8-15 సంకీర్తన; 8-30 వి. వలె; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు - హై-అసలేటెడ్ స్టోర్సు చూపాలా- రూపకం; 1-00 స్త్రీలకు- ఉరూ; 1-30 అం.వా; 1-40 హిం.వా; 1-50 తె. వా; 2-00 వాతావరణ సూచన; 2-01 సంగీతంగీత్; 2-10 ఉ.వా; 2-20 అంజనీదాస్ లోలేకర్; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 గ్రామలక్ష్మి; 5-50 బాలవిహార్; 6-00 అం. వా; 6-05 ప్రాం.వా. ఉర్దూ (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6-15 ప్రాం. వా; 6-25 ప్రముఖాంశం; 6-30 వ్యావసాయిక విషయాలు; 7-00 తె. వా; 7-15 దీక; 7-25 ముఖ్య ప్రకటనలు; 7-30 వి. రిలే; 7-45 రాగం, తానం, పల్లవి; 8-30 రేడియోన్యూస్ రీల్; 8-40 వయోలిన్; 9-50 ఈరోజు పార్టమెంటులో; 8-55 ప్రముఖాంశం; 9-00 అం. వా; 9-15 ఉ. వా; 9-30 అఖిల భారత నాటక కార్యక్రమం; 10-30 అం. వా; 10-35 నేటిధాన - జన గణ మన - ప్రసార సమాప్తి.

### హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-30 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-40 అం. వా; 6-45 భక్తి రంజని; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 వి. రిలే; 7-30 శారదా రామనాథన్; 7-45 సంగీత కిక; 8-00 అం. వా; 8-15 సంకీర్తన; 8-30 వి. వలె; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు - హై-అసలేటెడ్ స్టోర్సు చూపాలా- రూపకం; 1-00 స్త్రీలకు- ఉరూ; 1-30 అం.వా; 1-40 హిం.వా; 1-50 తె. వా; 2-00 వాతావరణ సూచన; 2-01 సంగీతంగీత్; 2-10 ఉ.వా; 2-20 అంజనీదాస్ లోలేకర్; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 గ్రామలక్ష్మి; 5-50 బాలవిహార్; 6-00 అం. వా; 6-05 ప్రాం.వా. ఉర్దూ (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6-15 ప్రాం. వా; 6-25 ప్రముఖాంశం; 6-30 వ్యావసాయిక విషయాలు; 7-00 తె. వా; 7-15 దీక; 7-25 ముఖ్య ప్రకటనలు; 7-30 వి. రిలే; 7-45 రాగం, తానం, పల్లవి; 8-30 రేడియోన్యూస్ రీల్; 8-40 వయోలిన్; 9-50 ఈరోజు పార్టమెంటులో; 8-55 ప్రముఖాంశం; 9-00 అం. వా; 9-15 ఉ. వా; 9-30 అఖిల భారత నాటక కార్యక్రమం; 10-30 అం. వా; 10-35 నేటిధాన - జన గణ మన - సమాప్తి.

### హైద్రాబాద్ - (బి)

### కడప

333.3 మీ. (900. కిలో సై.)

### విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6-30 హై.ఎ.వలె; 7-45 సమాప్తి.

47.02 మీ (6120 కిలోసై)

8-0 హై. ఎ. వలె 9-00 సమాప్తి.

42.02 మీ. (7140 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె; 1-00 శారదా రామనాథన్; 1-30 హై. ఎ. వలె; 2-10 శారదా రామనాథన్; 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. వలె; 7-00 తె. వా; 7-15 హై. ఎ. వలె; 8-30 వాద్య గోష్ఠి; 8-50 హై. ఎ. వలె; 9-15 అంగ్లం; 9-30 హై. ఎ. వలె; 10-35 వాతావరణ సూచన - నేటి ధాన - జన గణ మన - ప్రసార సమాప్తి.

### మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6-00 వందేమాతరం, మంగళ గానం; 7-0 తె.వా; (193.5 మీటర్లసైగూడా) 7-15 సంగీత మంజరి; 7-30 తిరుప్పావై పాడల్‌గళ్; 8-00 అం. వా; 8-15 ప్రసార సమాప్తి:

211.3 మీ. (1420 కిలోసై)

మధ్యాహ్నం: 12-00 కార్మికుల కార్యక్రమం; 1-00 పాశ్చాత్య సంగీతం; 1-30 అం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 మహిళా మండలి- చీటిదారి సీరియల్ నవల - 2 వ భాగం; 2-30 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

[5-30 నుండి 6-30 వరకు 60.98 మీ.గూడా]

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా; 6-05 ప్రాంతీయవార్తలు; (193.5 మీటర్లపై గూడా) 6-20 వాతావరణ సూచన - స్థానిక ప్రకటనలు; 6-40 సుందర పల్లి శ్రీనివాసన్; 7-00 తె వా; 7-15 వాద్య సంగీతం; 7-30 గీతమాలిక; 8-00 అంగ్లం; 8-10 విశాదసంగీతం; 8-15 అంజలి; 8-30 రేడియో న్యూస్ రీల్; 8-45 పిరాదసంగీతం; 8-50 ఈరోజు పార్లమెంటులో; 8-55 ప్రముఖాంశం; 9-00 అం. వా; 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం- తెలుగు; 10-10 వాద్య సంగీతం; 10-30 అం. వా. 10-35 వాతావరణ సూచన - జ నగణ మన - సమాప్తి.

మే 9 న నోయిడా ప్రదర్శన కొడైకెనాల్‌లో ఏర్పాటుచేయబడ్డారని తెలియజేస్తుంది.

# చేనేతపరిశ్రమ ప్రస్తుత పరిస్థితి : ఎదుర్కొంటున్న చిక్కులు

భారతదేశ ప్రసిద్ధ పరిశ్రమలలో చేనేత పరిశ్రమ ఒకటి ఇది చాలా పురాతనమైన పరిశ్రమ చరిత్రాత్మకమైనది. ఇది ఒకానొకప్పుడు దేశ సంస్కృతిని, నాగరికతనూ దేశ దేశాలకు చాటింది. ఇది దేశ ప్రజల కనుగుణమైన వస్త్రాలను పూర్తిగా ఉత్పత్తి చేయుటమేగాక పెద్ద పెద్ద మొత్తాల్లో విదేశాలకు ఎగుమతిని చేసి, దేశానికి సంపదతో పాటు కీర్తి ప్రతిష్ఠలను మహా సంపాదించిపెట్టింది. ఈ వస్త్రాలలో అందందంటాలు మనోజ్ఞమైన రంగులను, కళాత్మకమైన డిజైన్లను విదేశీయులు అచ్చెరువొందే వారు భారతదేశ వస్త్రాలంటే మంచి మోజుతో కొనేవారు. ఇటువంటి కళాత్మకము, అందందాలతో కూడిన వస్త్రాలతో రాజనటులు, రాజ మందిరాలు అలంకరింపబడేవి.

యంత్ర పరిశ్రమద్వారా వస్త్రోత్పత్తి ప్రారంభమైననాటినుండి మిల్లుదుస్తులపోటీని ఈ చేనేత పరిశ్రమ ఎదుర్కోవలసి వచ్చింది. అంతే గాక యింత్ర పరిశ్రమను కాపాడేందుకుగాను చేనేత పరిశ్రమ వాడే దిగుమతి నూలుపై పరాలు ప్రభుత్వం దిగుమతి సుంకం వంటి వాటిని విధింపటం ప్రారంభించింది.

ఇటువంటి ఇబ్బందులను, ఒడుదుడుకులను ఎదుర్కొన్నప్పటికి చేనేత పరిశ్రమ నాశనం కాకుండా తనను తాను రక్షించుకొని నేటికీ నిలబడ గలిగింది. నేటికీగూడా ఇది జాతీయ పరిశ్రమలలో ఒక ప్రధాన పరిశ్రమగానే పరిఢవిల్లుతుంది.

నేడు చేనేత పరిశ్రమ 30 లక్షలమైగా నున్నాలపై 75 లక్షల మంది చేనేత కార్మికులకు పని చూపిస్తూవుంది. దీనిపై 2 కోట్ల మందికిపైగా ఆధారపడి జీవిస్తున్నారు. దేశావసరాలకు సరిపడే వస్త్రాలలో మూడవ వంతును యిప్పుడిది ఉత్పత్తిచేస్తూ వుండడమేగాక ఏటా 15కోట్ల గజాల ఆర్డర్లపై రకపు వస్త్రాలను విదేశాలకు ఎగుమతి చేస్తూవుంది.

దేశ ఆర్థిక వ్యవస్థలో చేనేత పరిశ్రమకు గల స్థానాన్ని, ప్రాముఖ్యతను కేంద్ర ప్రభుత్వం గుర్తించి, వ్యవసాయం తరువాత ఎక్కువ జనాభాకు పని పల్పించే ఈ పరిశ్రమ మనుగడకు సహాయం చేయటానికి కొన్ని చర్యలు తీసుకొంది. కొన్ని వస్తువులను అమలు జరిపింది. ఉత్పత్తి నాణ్యాన్ని పెంచటానికి, డిజైన్లలో అభివృద్ధిని సాధించటానికి కొనుగోలు చేసేవారికి రిబేటులివ్వడంద్వారా వస్త్రాలు విడుదలకు మార్కెట్లను సంపాదించడం లాంటి సహాయ, సదుపాయాలను ప్రభుత్వం చేసింది. అందుకు చేనేత కార్మికులు కృతజ్ఞత తెలుపుతున్నారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర విధాలుగా అవలంబించే విధానాలు వైఖరులు చేనేత పరిశ్రమ రక్షణకు గాక నాశనానికి దారి వేసినానికి తీసేవిగా వున్నాయి. చేనేత పరిశ్రమ రక్షణకు సహాయకారిగా వుండే విధంగా వీటి విధానాల్లో మార్పు రావాలి.

## చేనేత కార్మికులు వినియోగిస్తున్న నూలుపై సుంకాల విధింపు

చేనేత కార్మికులు వినియోగిస్తున్న నూలుపై ఎక్సయిజు సుంకం విధించిన మొదట్లో అది నామమాత్రంగానే విధింపటం జరిగింది. అదైనా చేనేత పరిశ్రమ వినియోగించే సన్నరకాల నూలుపై మాత్రమే సుంకాన్ని విధించింది ప్రభుత్వం. ఎస్. ఎఫ్. 34 వ నెంబరు (పాత 40 నెంబరు) నూలు, దానికంటె తక్కువ నెంబర్ల నూలుపై ఎక్సయిజ్ సుంకం విధింపలేదు.

అయితే తరువాత 1964 వ సంవత్సరం కేంద్ర ప్రభుత్వపు బడ్జెట్ ప్రతిపాదనల్లో ఎస్. ఎఫ్. 34 వ నెంబరు. పాత 40 నెంబరు) నూలుపై ప్రభుత్వం సుంకం విధించింది. అంతకు దేశంలోని అన్ని ప్రాంతాల నుండి చేనేత కార్మికుల ప్రతినిధులు రాయదారం వెళ్ళి. ఈ నూలుపై విధించిన సుంకం వీరు చేనేత కార్మికులకు అనవసరపు భారాన్ని కలిగిస్తుందని చేనేత పరిశ్రమకు హాని కలిగిస్తుందని. ఈ ప్రతిపాదనలను వెంటనే విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరటం జరిగింది. కానిఫలితం శూన్యం. 1965 వ సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదనల్లో కూడా ఈ సుంకం యథాప్రకారమే కొనసాగింది. ఈ సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదనల్లో ఐన ఈ ఎస్. ఎఫ్. 34 వ నెంబరు (పాత 40 నెంబరు) నూలు పైన, అంతకంటె తక్కువ నెంబరు రకాల నూలు పైన ప్రభుత్వం సుంకం విధింపకుండా పెరిమంచు కొంటుందని లక్షలాది చేనేత కార్మికులు ఆశించారు. అయినవారివి ఆశలు అడియాసలే అయాయి. అంతేగాక ప్రభుత్వం యింకా ముందుకుపోయి చేనేతకార్మికులపై అదనపు భారాన్ని కూడా మోపింది. 1965-66 వ సంవత్సరం. కేంద్ర ప్రభుత్వపు బడ్జెట్‌లో చేనేత కార్మికులు వినియోగిస్తున్న నూళ్ళపైన్న సుంకాలను ఇంకా పెంచింది. అంతేగాక అదనంగా మరికొన్ని రకాల నూళ్ళపై కొత్తగా సుంకాలను విధించింది. ఇంతకు ముందువరకు ఎస్. ఎఫ్. 34 వ నెంబరు (పాత 40 నెంబరు) నూలుపై సుంకాన్ని విధించడమేగాక దాని మీద రకాలయిన ఎస్. ఎఫ్. 22 వ నెంబరు (పాత 26 వ నెంబరు) నూలుపైన అంతకుపైబడిన నెంబర్ల నూళ్ళ పైన ఇప్పుడు అదనంగా ప్రభుత్వం సుంకాలను విధించింది. గత తంలో కొన్ని రకాల నూళ్ళపై విధించిన సుంకాలు, వాటి హెచ్చింపుతరం పూర్తిగా చేనేత కార్మికులపైనే పడుతుంది. దీని ఫలితంగా చాలీచాలని వారి ఆదాయంలో మరింత కోతఏర్పడుతుంది. ఎస్. ఎఫ్ 22 (పాత 26 వ నెంబరు) అంతకు పైబడిన నెంబర్ల నూలుపై ఇప్పుడు తిరిగి కొత్తగా సుంకాల విధింపువల్ల ఇప్పటికే సరియైన పనులు, పుజూరులులేక బాధపడుతున్న లక్షలాది చేనేత కార్మికులు మరింత దుస్థితిని ఎదుర్కొనవలసి వస్తుంది. ఇప్పటికే గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్న చేనేత పరిశ్రమ ఇంకా దిగజారి పోతుంది.

నెలకు రు 1000 ల నుండి రు 2250 ల వరకు జీతాలుగల తన ఉద్యోగ వర్గానికి రు 100 ల కరువుభత్యాన్ని పెంచటంద్వారా జీవన వ్యయం పెరిగిందన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. అందుకనుగుణంగా వారికి బడ్జెట్‌లో సదుపాయం కల్పించింది. అయితే నెలకు రు. 30ల నుండి 45ల వరకు మాత్రమే ఆదాయంగల చేనేత కార్మికులపై వేరొక విధంగా ప్రభుత్వం వ్యవహరించింది.

చేనేత కార్మికుని ఆర్థిక పరిస్థితి రోజు రోజుకు అధ్వాన్నమవుతున్నది.

అందుచేత ఎస్. ఎఫ్. 34 (పాత 40 నెంబరు) అంతకు తక్కువ రకాలయిన్నళ్ళపై గల సుంకాలను పూర్తిగా రద్దుచేయాలని అంతకు పైబడిన నంబర్ల నూళ్ళ పైగల సుంకాలను గత సంవత్సరం స్థాయికి తగ్గించాలని మేము అర్థిక శాఖ మంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

## ఉన్ని, రేయాన్, ఆర్ట్ శిల్కు-నూళ్ళపై సుంకాల విధింపు

జౌళిమిల్లులు, మరమగ్గాలు ఉత్పత్తి చేసే ఉన్ని, రేయాన్, ఆర్టుశిల్కు-వస్త్రాలపై, అవి బట్టగా తయారైనతర్వాత గతంలో ప్రభుత్వం సుంకాల్ని విధిస్తూవుండేది. అయితే ఈ విధానాన్ని 1962 వ సంవత్సరం బడ్జెట్‌లో మార్చివేసి, తన రకాలు బట్టగా తయారవకముందు. దారంగావున్న స్థితిలోనే సుంకాల్ని విధింపటం ప్రభుత్వం ప్రారంభించింది. దీనివల్ల చేనేత పరిశ్రమ వినియోగించే పై రకం నూళ్ళపై కూడా కొత్తగా సుంకాల విధింపు జరిగింది. ఇది చేనేత పరిశ్రమకు అదనపుభారాన్ని మోపింది. ఈ ఎక్సయిజ్ సుంకాల విధింపుతో మిల్లులు, మర మగాలలో చేనేత మగ్గాలను కూడా ఒకే గాటను కట్టటం జరిగింది. ప్రభుత్వం అవలంబించిన ఈ విధానం మిల్లులకు, మరమగ్గాలకు బాగా తక్కువగా ముట్టే ఈ లాభంపై అదాయం పన్ను విధింపటం సమంజసం కాదు.

ఎక్సైజ్ చేనేత సహకార సంఘాలపై అదాయం పన్ను విధింపు అన్యాయమే గాక వీటికి చాలా హానికరం. అందుచేత దీనిని ప్రభుత్వం ఉపసంహరించుకోగలదని ఆశిస్తున్నాడు.

## చీరలు, ధోవతులు చేనేత పరిశ్రమకువెంటనే రేటాయించాలి

చేనేత వస్త్రాలు గతంలో విదేశాలకు పెద్ద ఎత్తున ఎగుమతి అయేవి. ఇవి విస్తారంగా పట్టేవు ఆఫ్రికా. తూర్పు ఆఫ్రికా. అగ్నేయాసియా దేశాలకు ఎగుమతి అయేవి. అనేక కారణాలచేత మనం ఈ మార్కెట్లను పోగొట్టుకోవడం జరిగింది. పాకిస్తాన్, బర్మా, సింహళం దేశాలు భారతచేనేత వస్త్రాలకు మంచి మార్కెట్లు. అయితే ఇటీవలి భారత - పాకిస్తాన్ సంఘర్షణ కారణంగా పాకిస్తాన్‌కు చేనేత వస్త్రాల ఎగుమతులు పూర్తిగా స్తంభించిపోయాయి. బర్మా తన దేశ చేనేతపరిశ్రమకు రక్షణ కల్పించాలని భారత చేనేత వస్త్రాల దిగుమతిని నిషేధించింది. అయితే మిల్లు వస్త్రాల దిగుమతిపై ఎటువంటి విధినిషేధాలు లేవు. ఇటీవలివరకు మన చేనేత వస్త్రాలను దిగుమతి చేసుకుంటున్న సింహళ దేశంవారా తన దేశ చేనేత పరిశ్రమకు రక్షణ కల్పించటానికి మన చేనేత వస్త్రాల దిగుమతిని పూర్తిగా నిషేధించింది. అయితే భారత మిల్లు వస్త్రాలు దిగుమతికి అనుమతించింది.

'బ్లీడింగ్‌మద్రాస్' వంటి వస్త్రాలను దిగుమతి చేసుకొనే అమెరికాలోకూడా ఇటీవలవాటి డిమాండ్ పడిపోయింది. దీనితో ఈ రకాల బట్టనిల్వలు పెరిగిపోయాయి. ఇవి ఉత్పత్తి చేసే చేనేత కార్మికులలో నిరుద్యోగం ఏర్పడింది.

చేనేత వస్త్రాలకు విదేశాలలోగల మార్కెట్లు ఈ ఎదంగా పోవటంతోపాటు కొన్ని దేశాల్లోకూడా దిగుమతులు తగ్గటంలో చేనేత పరిశ్రమ తన వస్త్రాల విడుదలను పూర్తిగా తనదేశంమీదే ఆధారపడక తప్పని పరిస్థితి ఏర్పడింది.

దేశీయమార్కెట్టులో చేనేత పరిశ్రమ మిల్లులు, మరమగ్గాల పోటీని ఎదుర్కోవలసి వుంది. అల్ ఇండియా హేండ్‌లూమ్ బోర్డు ఇటీవలమిల్లులు,మరమగ్గాలపై ఉత్పత్తిఅయ్యే బట్టపై చేనేత మగ్గాలపై తయారయ్యే బట్టపై గిట్టింపుధరలో గల వ్యత్యాసంపై విచారణ జరిపింది. దీనిలో తేలిన విషయం మేమంటే చేనేత మగ్గాలపై తయారయే బట్ట గిట్టింపు ధర 11% శాతం వాటికంటె అధికంగా వుంటుందని తేలింది.

గిట్టింపు ధరలోవున్న ఈ వ్యత్యాసం వల్ల, దేశీయ మార్కెట్‌పై ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడినందువల్ల, ఈ చేనేత పరిశ్రమ మనుగడకు, రక్షణకు, కొన్నిరకాల వస్త్రాల ఉత్పత్తిని పూర్తిగా చేనేతపరిశ్రమకువెంటనే కేటాయించాలని ప్రభుత్వాన్ని చేనేత కార్మికులు కోరుతున్నారు.

శ్రీ అశోక్ మెహతా అధ్యక్షతలో ఎయమించబడిన 'ఎవర్‌లూమ్ ఎంక్వయిరీ కమిటీ' నల్గవ పంచవర్ష ప్రణాళిక, రాష్ట్రాలకు 'హేండ్‌లూమ్స్ వర్కింగ్‌గ్రూపు' రెండూ కూడా చేనేత పరిశ్రమను రంగుబట్టీల ఉత్పత్తిని పూర్తిగా కేటాయించాలని ప్రభుత్వానికి సిఫారసు చేశాయి పరిశ్రమకు రక్షణ కల్పించటానికి మన చేనేత వస్త్రాల దిగుమతిని పూర్తిగా నిషేధించింది. అయితే భారత మిల్లు వస్త్రాలు దిగుమతికి అనుమతించింది.

'బ్లీడింగ్‌మద్రాస్' వంటి వస్త్రాలను దిగుమతి చేసుకొనే అమెరికాలోకూడా ఇటీవలవాటి డిమాండ్ పడిపోయింది. దీనితో ఈ రకాల బట్టనిల్వలు పెరిగిపోయాయి. ఇవి ఉత్పత్తి చేసే చేనేత కార్మికులలో నిరుద్యోగం ఏర్పడింది.

చేనేత వస్త్రాలకు విదేశాలలోగల మార్కెట్లు ఈ ఎదంగా పోవటంతోపాటు కొన్ని దేశాల్లోకూడా దిగుమతులు తగ్గటంలో చేనేత పరిశ్రమ తన వస్త్రాల విడుదలను పూర్తిగా తనదేశంమీదే ఆధారపడక తప్పని పరిస్థితి ఏర్పడింది.

దేశీయమార్కెట్టులో చేనేత పరిశ్రమ మిల్లులు, మరమగ్గాల పోటీని ఎదుర్కోవలసి వుంది. అల్ ఇండియా హేండ్‌లూమ్ బోర్డు ఇటీవలమిల్లులు,మరమగ్గాలపై ఉత్పత్తిఅయ్యే బట్టపై చేనేత మగ్గాలపై తయారయ్యే బట్టపై గిట్టింపుధరలో గల వ్యత్యాసంపై విచారణ జరిపింది. దీనిలో తేలిన విషయం మేమంటే చేనేత మగ్గాలపై తయారయే బట్ట గిట్టింపు ధర 11% శాతం వాటికంటె అధికంగా వుంటుందని తేలింది.

గిట్టింపు ధరలోవున్న ఈ వ్యత్యాసం వల్ల, దేశీయ మార్కెట్‌పై ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడినందువల్ల, ఈ చేనేత పరిశ్రమ మనుగడకు, రక్షణకు, కొన్నిరకాల వస్త్రాల ఉత్పత్తిని పూర్తిగా చేనేతపరిశ్రమకువెంటనే కేటాయించాలని ప్రభుత్వాన్ని చేనేత కార్మికులు కోరుతున్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వం గతంలో చేనేత పరిశ్రమను యెడల చాలా నిర్దాక్షిణ్యంగా వ్యవహరించేది. తన రాష్ట్రంలో పవర్ మగ్గాలు, తొలి మిల్లులు పెద్ద సంఖ్యలో పుట్టుకువచ్చి, అవి ఉత్పత్తిచేసే వస్త్రాలలో చేనేతవస్త్రాలు పోటీచేయవలసి వస్తుండటంవల్ల ఇతర రాష్ట్రాలలోవలెనూపాయిస్తుతున్నట్లు రిబేటులు యివ్వాలని కేంద్ర ప్రభుత్వంలో వాదించి 1953 - 54 లో దానిని మహారాష్ట్ర ప్రభుత్వం నాధించింది.

అటువంటి మహారాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో అనుసరించని విధానాన్ని అనుసరించి. చేనేత వస్త్రాలపై 1963-64 వ సంవత్సరములో అమ్మకం పన్ను భారాన్ని మోపి ప్రభుత్వ రాష్ట్రం అయింది. రు. 6 ల నుండి. రు. 12 లోపుగల అమ్మకంపై మీదుపన్ను శాతం. రు. 12 ల పైబడిన అమ్మకంపై మీదుపన్ను 10 శాతం అమ్మకం పన్ను విధించింది. అయితే చేనేత మగ్గం కంటె పవర్లు ఉత్పత్తి శక్తి గల మరమగ్గాల చిన్న యూనిట్లు ఉత్పత్తి చేసే వస్త్రాలపై ఈ అమ్మకంపన్ను విధించ లేదు. నాలుగు, అంతకు తక్కువగలకాటేజ్ పవర్‌లూమ్స్ యూనిట్లపై ఈ అమ్మకం పన్ను విధించలేదు. నాలుగు అంతకు తక్కువగల "కాటేజ్ పవర్‌లూమ్స్" యూనిట్లను అమ్మకం పన్నునుండి మినహాయించడం జరిగింది.

ఈ రెండు రంగాలలో ఉత్పత్తి కాబడే వస్త్రాల గిట్టుబడిధరలోనే చాలా వ్యత్యాసం వుంటుంది. దానికితోడు కాటేజ్ మరమగ్గాలపై ఉత్పత్తిఅయ్యే వస్త్రాలకు అమ్మకం పన్నునుండి మినహాయింపు: చేనేత వస్త్రాలపై విధింపు!

దొడ్డబళ్ళాపూర్ (మైసూరు), సూరత్ (గుజరాత్)లలో కాటేజ్ మరమగ్గాలపై ఆధారపడతోను.ఆకర్షణీయమైన డిజైన్లతోను తయారు చేయబడ్డ శిల్కు, ఆర్టుశిల్కు వస్త్రాలు బొంబాయి మార్కెట్‌లో అమ్మకానికి వస్తున్నాయి. వీటిపై ఎక్సయిజ్ సుంకంగాని, అమ్మకం పన్నుగానిలేదు. ఈ కారణంచేత అనేక మంది చేతి వస్త్రం అమ్మకందార్లు తమ చేనేత వస్త్రాలను మరమగ్గాలమీద తయారైన వస్త్రాలుగా సమామెచేసి విక్రయం చేస్తున్నారు. ఆ విధంగానాయి మరమగ్గాల సౌకర్యాల్ని పొందుతున్నారు.

ఈ అమ్మకంపన్ను విధింపువల్ల దాదాయిలోని 'హేండ్‌లూమ్ హౌస్'లో చేనేత వస్త్రాల అమ్మకం 20% శాతం పడిపోయింది.

చేనేత వస్త్రాలపై ఈ అమ్మకం పన్నును రద్దుచేయమని కోరుతూ మహారాష్ట్ర ప్రభుత్వం పట్టు చేనేత ప్రతినిధివర్గాలు పలుమార్లు రాయదారం వెళ్ళటం జరిగినవి. కాని ఈ అమ్మకం పన్నును రద్దుచేయక పోగా కొద్ది నెలక్రితం తిరిగి దీనిని మరొక శాతం హెచ్చింపటం జరిగింది.

అందు మీదట చేనేత ప్రతినిధివర్గం 1966 జనవరిలో రాష్ట్ర ప్రభుత్వాన్ని తిరిగి కలుసుకుని చేనేత వస్త్రాలపై అమ్మకం పన్నును పూర్తిగా రద్దు చేయాలని ఒక మెమోరాండం సమర్పించింది. ఈ అమ్మకం పన్ను విధింపువల్ల చేనేత పరిశ్రమకు కలుగుతున్న కష్ట నష్టాలను దానిలో పేర్కొనటం జరిగింది.

ఈ అమ్మకం పన్నును రద్దుచేసేటట్లు కేంద్రప్రభుత్వం ప్రభుత్వాలు. చేనేత వస్త్రాల అమ్మకానికి రక్షణ కల్పించాలి.

## చేనేత కార్మికులకు కనీస వేతనం

యంత్ర పరిశ్రమలలో పని జేసే పారిశ్రామిక కార్మికులకు కనీసవేతనాలున్నారంటే చేసేందుకుగాను ప్రభుత్వం "వేజ్ బోర్డులను" నియమిస్తూ వున్నది. చేనేత కార్మికుడు తన ఇంట్లో తనకుతాను నేతనేసుకొని జీవించే వ్యక్తి ఇతనిది స్వాధీన వృత్తి ఇతని ఆదాయం యంత్ర పరిశ్రమలో పని చేసే పారిశ్రామిక కార్మికుని ఆదాయంలో సగం కంటె తక్కువగా కూడా వుంటుంది. అటువంటి తక్కువ ఆదాయం గల ఇతనికి పారిశ్రామిక కార్మికుని వలె "కనీస వేతనం" న్యాయంగాలేదు. చేనేత కార్మికునిచేత, నేయించుకొనే యజమానిపై చేనేత కార్మికునికి కనీసవేతనం యివ్వాలన్న నిర్బంధం లేదు.

చేనేత పరిశ్రమకుకూడా కనీస వేతనం చట్టం ఏర్పాటు చేసేందుకు వర్యలుతీసుకొని ఈ పరిశ్రమలోని లక్షలాది మంది చేనేత కార్మికులను ప్రభుత్వం రక్షణ కల్పించాలి.

ప్రస్తుతం చేనేత పరిశ్రమలో నిరుద్యోగం ప్రబలంగా వుంది. కొందరికి పూర్తిగా పనిలేదు. మరికొందరికి అసలేపనిలేదు. కృతికి ఏదోఒక పని చూపుకొనేందుకు కొందరు తమ స్వస్థలాలను వదిలి పేరే ప్రదేశాలకు తరలి వెళుతున్న హృదయ విదారక సంఘటనలు వినవస్తున్నాయి. ప్రతీచోట మార్పురపరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ పరిస్థితిని మరికొంతకాలం ఇలాగే కొనసాగింపవిస్తే నిస్సందేహంగా ఇది చేయిదాటిపోయి విషమ పరిస్థితులు ఏర్పడతాయనటంలో సందేహం లేదు.

అందుచేత ప్రజానాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడే కదిలి చేనేత కార్మికులను ఈ దుర్భరపరిస్థితుల నుండి కాపాడేందుకు, వారికి తగు రక్షణ కల్పించేందుకు వెంటనే అవసరమగు చర్యలు తీసుకోవాలి.

# ఆర్.టి.సి. కార్మికులకు ఉపాధ్యాయ సంఘ అండదండలు

## మేనేజిమెంటు అమలు జరుపుతున్న నిర్బంధ విధానానికి ఖండన

హైదరాబాద్, ఏప్రిల్ 25

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు, కార్మికులకు మధ్య ఏర్పడిన చరిత్రాత్మక ఐక్యతను మరింత పటిష్ట మొనరించుకోవాలని ఉభయుల జీవిత పరిస్థితులను మెరుగుపరచుకోడానికి ఇది అవసరమనీ ఇటీవల జరిగిన ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘ కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు మార్చి 28 నమ్మెలో పాల్గొన్న కార్మికులపై ఆర్. టి. సి. మేనేజిమెంటు అమలు జరుపుతున్న నిర్బంధ కాండను ఖండించారు.

ఆర్. టి. సి. పిట్టుత్తి కార్మికుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం అంగీకరించనందుకు తమ విధానాన్ని వ్యక్తంచేస్తూ ఈ వివాదంలో ప్రభుత్వం జోక్యం కలుగజేసుకొని వారి కోర్కెలు ఆమోదించవలసిందిగా చూడాలని కోరారు. ఆర్. టి. సి. మేనేజిమెంటువారు మార్చి 28 న మ్మెలో పాల్గొన్న తాత్కాలిక పనివారిని పనులనుండి తొలగించడానికి జీతాలలో కోతపెట్టడానికి అవలంబించబడుతున్న నిర్బంధ విధానాలను సమావేశం వారుత్రీవంగా నిరసించారు. ఈ కార్మికుల పోరాటానికి తమ పూర్తి అండదండలను సాహాయ్యాన్ని తెలియజేశారు.

కేంద్ర ఉద్యోగులకు ఇచ్చేస్థాయిలో అధికధరలను సాధించుటకే తమ టిదిలక్ష్య పని సమావేశం వారు పునరుద్ఘాటించారు.

# పత్రికలు

## సంఘ విద్రోహులకు శిక్షలు విధిస్తున్నారా?

మహాశయా!

కాకినాడ రేవులో 392 బస్తాల బియ్యం రహస్యంగా రవాణా చేస్తున్న వీరు మనవలను అక్రమార్కులు స్వాధీనపరచుకున్నట్లు,కర్నూలు నుండి మైసూరుకు వెళ్లవలసిన 72 క్వింటాళ్ల జొన్నలు, 28 క్వింటాళ్ల బియ్యం రహస్యంగా రవాణా చేస్తున్న సందర్భంగా 21 మందిని అరెస్టుచేసినట్లు పత్రికలలో వార్తలువచ్చాయి. అట్టుకున్నట్లు ఇలాంటి అరెస్టులు జరిగినట్లు ప్రచురిస్తారు. కాని అట్టివారికి ఎలాంటి శిక్షలు నిర్విధించారో అటువంటి ప్రచురింపడంలేదు. ఎందుచేత ఇదనుకు తీ వీరు పంచలు పంచలేదు. అందుకని తిండిగింజలు, కరువుమ్యాయి అంటున్నారు కొంతమంది పెద్దమనుషులు. కాని వీరికటి బజారునుండి ఎంతైనా తిండి గింజలు వస్తాయి. వంట పండుచుంచానే చీకటి బజారుకు ఎలా వెళ్ళింది. ఎవరికి చేరినట్టు లేదు. ఏం చేస్తోంది పాలకవర్గం? సంఘంలో ఇలాంటి చీకటిబజారు వర్గాలు ఉన్నంతకాలం ప్రజలకు దాదాపు తప్పదు. ఇలాంటి సంఘ విద్రోహులు ఉన్నంతకాలం ప్రజలు గరు ఏమిటి? అకలిచేత అలమటిస్తూ పుంతలమేనా చీకటిబజారులో పున్న చీకటిపుచుగులను దూపుకుపేదరకు ప్రతికరం దుస్వాధ్యం. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు. ప్రజలు మరొకవైపునుండి చీకటిబజారుపాలరులను అరికట్టాలి. పైన తెలిసినటువంటి బొంగరవాణా సందర్భంలో అరెస్టు చేయబడిన చీకటి బజారు దళారీల సంగతి ఎమిచేశారో ప్రభుత్వం ప్రకటించాలి. ఒకమనిషి స్వార్థబుద్ధితో తోటివారికి ద్రోహం చేస్తున్నాడని తెలిసినాకా పూచుకోవడం మరింత ద్రోహం.

ఇట్లు
ముద్దు వీరారెడ్డి
సికింద్రాబాదు.

## మల్లిలోటలుపట్టే తెగులు

మహాశయా!

గత రెండు సంవత్సరములనుండి మల్లి పుష్పరోదులను యెర్ర మొగ్గ తెగులుపట్టి రైతులందరి నష్టపరుచుచున్నదు నేను కూడా నష్టపరియున్నాను. ఈ సంవత్సరం డెమోక్రాన్

# అమ్రోతి ప్రత్తి గింజల ఫ్యాక్టరీలో పేలుడు

## 25 మంది మృతి, 60 మందికి గాయాలు

అమ్రోతి, ఏప్రిల్ 26

మహారాష్ట్రలోని అమ్రోతిలో నేటి ఉదయం ఒక ప్రత్తి గింజల ఫ్యాక్టరీలో పేలుడు సంభవించిన ఫలితంగా 25 మంది మరణించారు. 60 మంది తీవ్రంగా గాయపడ్డారు.

ఈ పేలుడు జరిగిన ప్రాంతంనుండి క్షతగాత్రులను వెలికి తీశారు. గాయపడి ఆస్పత్రికి చేర్చినవారిలో 20 మంది మరణించారు.

ఈ పేలుడు సంభవించిన సమయానికి 50 మందికి పైగా కార్మికులు ఆ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నట్లు తెలుస్తున్నది. వారిలో ఎంత మంది లోపల చిక్కుపడిపోయారో ఇంకా తెలియరాలేదు.

ఈ ఫ్యాక్టరీకి సమీపంలో పొరలలో నివసిస్తున్న ప్రజలు బావా, ఈ పేలుడువల్ల నూనె, తదితర పదార్థాలు ఎగిరివచ్చి పడినందున గాయపడ్డారు.

ఈ పేలుడు ఫలితంగా ఇట్టూ అరమైలు ప్రాంతంలో నూనె, లోహపు ముక్కలు తదితర పదార్థములన్నీ చెల్లాచెదురుగా నిమ్మాయి. ఫలితంగా యీ ప్రాంతంలో బీభత్సం కలిగింది.

ఈ ఫ్యాక్టరీలోని ప్రత్తిగింజల బస్తాలు ఇతర పదార్థాలు ఇంకా కాలిపోతూనే వున్నాయి.

ఈ ప్రాంతాలలో ఇంకా పేలుళ్ళు సంభవించ గలవన్న అనుమానంతో పోలీసులు ఆ ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాలలోని ప్రజలు అక్కడికక్కడే మరణించారు.

అకోలా, నాగపూర్, పర్లాస్ నుండికన్నించిన ఫైర్ ఇంజన్లు మంటలను ఆర్పడానికి ఇంకా పెనుగులాడుతూనే వున్నాయి. ఈ పేలుడువల్ల కలిగినశబ్దం మైలు దూరానికి పైగా వినిపించింది. పేలుడు కారణాన్ని ఇంకా నుగొనవలసి వుంది.

# ఢిల్లీలో వామపక్ష ప్రతిపక్ష పార్టీల సమావేశం

## ఐక్యసంఘటన నిర్మాణం కోసం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

రానున్న సాధారణ ఎన్నికలలో సాధ్యమైన ఎక్కువ స్థానాలలో కాంగ్రెసును యేవిధంగా ఓడించాలో ఆలోచించేందుకు నేడు ఢిల్లీలో 9 వామపక్ష ప్రతినిధుల సమావేశం జరిగింది.

ఎన్నికలలో ఐక్యంగా పోరాడేందుకు ఒక అవగాహనకు రావడానికి వామపక్ష నాయకులు అనేక ప్రత్యామ్నాయాలను చర్చించారు.

సమావేశాలలోపల్చిన అనేక సంశయాలను నివృత్తులు చేయడానికి, జాగ్రత్తలో కొంచెం యిలో మరో సమావేశం జరపడానికి వారు నిర్ణయించారు.

ఈ సమావేశంలో వామపక్ష పార్టీలమధ్య సీట్లపంచికీ, కనీస ఉమ్మడి కార్యక్రమం యీ పద్ధతి అభివాద హద్దులదరికే పరిమితపయి వుండాలనా లేక యితర ప్రతిపక్ష పార్టీలనుకూడ ఆహ్వానించాలనా అనే అంశాలను సమావేశం పరిశీలించింది.

శ్రీయుతులు జ్యోతిబాసు, ఏ. సుందరయ్య, డాక్టరు జి. అధికారి, రజేశ్వర్ పండ, రిపబ్లికన్ పార్టీ కమ్యూనిస్టు పార్టీకి చెందిన లక్ష్మీదాస్‌తోపాటు హాజరయినవారిలో వున్నారు.

భారత కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, మహారాష్ట్రజాతీయ పరిషత్, ప్రజాసోషలిస్టుపార్టీ, రిపబ్లికన్ కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ ప్రతినిధులు సమావేశంలో పాల్గొనలేదు. అయితే వారలో శ్రీయుతులు సుందరయ్య, జ్యోతిబాసు, త్రిదీప్ చౌధురీలు చర్చించారు.

# అస్సాంలో మోటార్ వాహనాల నిరవధిక సమ్మె

షిల్లాంగ్, ఏప్రిల్ 25

అస్సాం ప్రభుత్వం మోటారు వాహనాలపై పన్నులు పెంచినందుకు నిరసనగా నిటీపన్నులు, టాక్సీలరాకపోకలు అన్ని ప్రైవేటు వాణిజ్య వాహనాలు నేడు నిరవధిక సమ్మె ప్రారంభించాయి.

నిరవధిక సమ్మె జరపవలసిందిగా అస్సాం మోటారు రవాణా యజమానుల సంఘం యిచ్చిన ఆదేశానుసారంగా రాష్ట్రంలో వేలాదిగా వాహనాలు నిలిచిపోయాయి.

సమ్మె శాంతియుతంగా జరుగుతున్నట్లు పోలీసువర్గాలద్వారా తెలియవచ్చింది.

ప్రైవేటువాహనాలు, ప్రభుత్వబస్సులు, వాహనాల రాకపోకలు మామూలుగానే వున్నాయి.

# డొంగ కరెన్సీ నోట్ల ముద్రాపకుల అరెస్టు

## కేరళలో

అలెప్పి, ఏప్రిల్ 25

డొంగ కరెన్సీనోట్లను ముద్రిస్తున్నారనే అనుమానంపై యిద్దరిని 40 మైళ్ళ దూరంలోనున్న చెంగన్నూర్‌వద్ద పోలీసులు యిద్దరు వ్యక్తులను కష్టడీలోకి తీసుకున్నారు. వారివద్ద నొక్క డొంగ కరెన్సీ నాణాలు దొరికాయి.

# సోవియట్ ప్రధాని భారత పర్యటన

మాస్కో, ఏప్రిల్ 25

సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ ఈ సంవత్సరం సెప్టెంబరులోగాని అక్టోబరులోగాని భారతదేశ పర్యటన జరపవచ్చునని తెలుస్తున్నది.

# విజయవాడలో లారీ డ్రైవరుకు 2 నెలల జైలుశిక్ష

విజయవాడ, ఏప్రిల్ 25

విజయవాడలో ఏలూరురోడ్డుపై లారీని అజాగ్రత్తగా నడిపి కిక్కిరిసిన లారీ డ్రైవరు శ్రీ లంబటి దాలయ్యపై నేడు విజయవాడ అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేటు రెండు నెలల జైలు శిక్ష విధించారు.

ఈనెల 6 వ తేదీన ఏలూరురోడ్డులోనున్న దక్షిణభారత బీంపీ ప్రచారకసభ భవనంవద్ద లారీ కిక్కిరిసి గ్రుడ్డుకొన్ని ఫలితంగా కిక్కిరిసిన డ్రైవరు శ్రీ తుమరిగంటి భాషయ్యపై స్వల్ప గాయాలు తగిలాయి.

నేడు ఫస్టు అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ శ్రీ పున్నారావుగారు ఆ కేసును విచారించి లారీడ్రైవరుకు రు. 100 లు జరిమానా విధించారు. జరిమానా చెల్లించనందుకు నెలలుగా 2 నెలలు జైలుశిక్ష విధించారు.



నాగార్జునసాగర్ మ్యూజియమ్‌లో ఒక శిల్పాన్ని దర్శిస్తున్న శ్రీ చాగ్లా

# వారణాసి ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం

## నలుగురి మృతి : పలువురికి గాయాలు

అలహాబాద్, ఏప్రిల్ 25

దిల్లీనుండివెళ్ళున్న వారణాసి ఎక్స్‌ప్రెస్ బండిలోని ఒక పెట్టెలో అలహాబాద్ - వారణాసిసెక్షన్‌లో ఒకచోట పెద్ద అగ్నిప్రమాదం సంభవించింది. నలుగురు ప్రయాణీకులు అక్కడికక్కడే మరణించారు.

30 మందికి తీవ్రంగా గాయాలైనవి. వారిలో నలుగురి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

ప్రమాదానికి గురైన వారిని హుల్‌హుల్ అనుపత్రికి తరలించారు.

ఈ రైలు హుల్‌హుల్ స్టేషన్ విడిచి వెళ్ళిన కొద్దినేపటికే ఒక పెట్టెలో మంటలు లేచాయి. అలారం గొలుసులాగి రైలును ఆపడానికి ప్రయాణీకులు చేసిన ప్రయత్నం ఫలించలేదు. కొందరు రైల్లోనుండి బయటకు దూకారు. వారు తీవ్రంగా గాయపడ్డారు.

అలహాబాద్‌నుండి వైద్యసహాయక వ్యాన్ని ప్రమాద స్థలానికి పంపారు.

# ఢిల్లీలో భారత-సోవియట్ సాంస్కృతి కోత్సవాలు

## రక్షణ మంత్రిచే నేడే ప్రారంభం : మాస్కోనుంచి సోవియట్ ప్రతినిధివర్గంరాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

భారత-సోవియట్ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యాన న్యూఢిల్లీలో జరిగే భారత-సోవియట్ సాంస్కృతికోత్సవాలు యీ నెల 27 న ప్రారంభమవుతాయి. ఈ ఉత్సవాలు మే 4 వరకూ జరుగుతాయి. భారతదేశానికి చెందిన 700 మంది ప్రముఖ రచయితలు, కళాకారులు, యితర ప్రముఖులు, యీ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. వీరిలో 18 మంది కేంద్ర మంత్రులు, 12 రాష్ట్రాల గవర్నర్లు, 5 గురు రాష్ట్ర ముఖ్యమంత్రులు, 30 మంది వైస్‌చాన్సలర్లు, 50 మంది పార్లమెంటు సభ్యులు, 200 మంది రచయితలు, 30 మంది కళాకారులు, 40 మంది సంగీత విద్వాంసులు, 20 మంది నృత్యప్రదర్శకులు, 30 మంది నాటకరంగంలోని నటీనటులు, 50 మంది విద్యావేత్తలు, విజ్ఞానవేత్తలు, 20 మంది డాక్టర్లు, 30 మంది న్యాయవాదులు, 30 మంది సంపాదకులు, పాత్రికేయులు, 200 మంది యితర ప్రముఖులు వున్నారు.

ఏప్రిల్ 27 సాయంత్రం 6-30 గంటలకు జరిగే సోవియట్ కళాకారుల సంగీత నృత్య ప్రదర్శనానికి రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ ప్రారంభోత్సవం చేస్తారు.

### సోవియట్ సాంస్కృతిక ప్రతినిధివర్గం

భారత - సోవియట్ సాంస్కృతిక సంస్థ ఆహ్వానంమీదట, సోవియట్ సాంస్కృతిక ప్రతినిధివర్గం ఒకటి యీ రాత్రి మాస్కోనుండి భారతదేశం బయలుదేరింది.

ఈ ప్రతినిధివర్గానికి వింగ్‌డిక్ అలియక్‌పటోవ్ నాయకత్వం వహిస్తున్నారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో ఈ ప్రతినిధివర్గం పర్యటించుతుంది. ఈ ప్రతినిధివర్గం గౌరవార్థం మాస్కోలోని భారత రాయబారి శ్రీ కాల్ నేటి మధ్యాహ్నం విందు చేశారు.

# 'ఐక్య సంఘటన నిర్మాణానికి ప్రజలు కృషి చేయాలి'

## శ్రీ గోవిందన్‌నాయర్ ఉద్ఘాటన

ఎర్నాకులం, ఏప్రిల్ 25

కేరళలో వామపక్ష ఐక్య నిర్మాణానికి ప్రజలు కృషి జరపాలని, అలాంటప్పుడే తగినంత మెజారిటీ లభ్యమవుతుందని నేడిక్కడ భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ యం. యన్. గోవిందన్ నాయర్ కొచ్చిన్ విమానాశ్రయంలో పత్రికా విలేకరులకు తెలియజేశారు.

రాష్ట్రంలో అలాంటి ఐక్యసంఘటన మాత్రమే సుస్థిర ప్రభుత్వాన్ని యేర్పాటు చేయగలదని ఆయన తెలిపారు.

# కామన్వెల్తు సభ్యత్వంపై లోక్‌సభలో పలువురు సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

భారతదేశంపట్ల ఆంగ్లో-అమెరికన్ వైఖరిదృష్ట్యా కామన్వెల్తులో మన సభ్యత్వం గురించి పునరాలోచన జరగాలని యీరోజు లోక్‌సభ విదేశాంగశాఖ పద్దులపై జరిగిన చర్చ సందర్భంలో శ్రీయుతులు యస్. సి. ఛటర్జీ, హీంబారువా ప్రభృతులు డిమాండు చేశారు.

తూర్పు జర్మనీని, ఇజ్రాయిల్‌ను కూడా గుర్తించాలని కొందరు ప్రతిపక్షసభ్యులు, మరికొందరు కాంగ్రెస్ సభ్యులు డిమాండు చేశారు.

ఆఫ్రికా-ఆసియా దేశాలలో మన సంబంధాలను మరింత గట్టిపరచుకోవాలని చాలా మంది సభ్యులు దాక్కి చెప్పారు.

చైనాలోగాని, పాకిస్తాన్‌లోగాని రాజీయోచనే కూడదని హోమ్ న్యాయశాఖ మంత్రి శ్రీ అశోక్‌సేన్ సమాధానమిచ్చారు. అరెండు దేశాల విషయంలో ఎలాంటి ధోరణులు పెట్టుకోరాదు. అని అంగ్లో ఇండియన్ నామినేటెడ్ సభ్యులు శ్రీ ఫ్రాంక్ ఆంథోని చెప్పారు.

పాకిస్తాన్‌తో చేసిన విధంగానే చైనాలో గూడా సమాధాన కృషి జరగాలని, అది సాధ్యమేనని శ్రీ యస్. సి. ఛటర్జీ (ఇండిపెండెంట్) చెప్పారు.

# ఉత్తర వియత్నామ్‌చే ప్రతిరోజూ 2 అమెరికా విమానాల కూల్చివేత

## వాషింగ్టన్ పాలకుల కంగారు

సైగాన్, ఏప్రిల్ 26

ఉత్తర వియత్నాంపై దాడి చేయడానికి వెడుతున్న అమెరికన్ యుద్ధ విమానాలు అధిక సంఖ్యలో కూల్చివేయబడుతున్నందుకు అమెరికా పాలక వర్గాలలో కంగారు బయలుదేరింది.

ఇకముందు ఉత్తరవియత్నాం సైనికదళాలు అమెరికావిమానాలను, మిగిలిన విధ్వంసక శకటములలో కూల్చారా లేక మిస్సైలలో కూల్చారా అన్న విషయాన్ని తాము ప్రకటించబోమని అమెరికా సైనికాధికారులు నిన్న ఇక్కడ తెలిపారు.

గతవారం రోజులలోపల తన ఉత్తరవియత్నామ్ సైనిక దళాలచే అమెరికన్ 10 విమానాలు కూల్చివేయబడినవని అమెరికా సైనికాధికారులు ప్రకటించారు.

ఒక వారంలో యిన్ని విమానాలను అమెరికా కోల్పోవడం అపూర్వమని ఇక్కడ అభిజ్ఞవర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు.

ఉత్తర వియత్నామ్‌పై దాడులలో అమెరికా సగటున రోజుకి 2 విమానాల చొప్పున కోల్పోతున్నది.

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా విమానదాడులు పరింత తీవ్రమవుతున్నాయి. శత్రు దాడులను ఎదుర్కొనడానికి, ఉత్తర వియత్నామ్‌కు చెందిన మిగ్ విమానాలు అకాశయుద్ధానికి సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది.

ఇది ఇలా వుండగా, దక్షిణ వియత్నాంలో వియత్నాం గెరిల్లాలు శత్రుబలాలపై తమ దాడులను తీవ్రతరం చేస్తున్నారని సైగాన్‌కు చేరుతున్న వార్తలు తెలుపుతున్నవి.

# 'వియత్నాం సమస్యను దేశప్రజలే పరిష్కరించాలి'

## విదేశీజోక్యంసహించబోమని హోచిమిన్ ఉద్ఘాటన

హనోయ్, ఏప్రిల్ 25

"జెనీవా ఒప్పందం నిర్దేశించిన ప్రకారం వియత్నాం సమస్యను ఎలాంటి విదేశీజోక్యం లేకుండా వియత్నాం ప్రజలే పరిష్కరించుకోవాలి" అని ఉత్తర వియత్నాం అధ్యక్షుడు హోచిమిన్ నేడు ఉద్ఘాటించారు.

ఉత్తర వియత్నాం జాతీయ శాసనసభ మూడవ సమావేశం ప్రారంభంలో హోచిమిన్ ఉపన్యసిస్తూ ఇంకా ఇలా అన్నారని ఉత్తరవియత్నాంవార్తాసంస్థ ప్రకటించింది.

"అమెరికా, దక్షిణవియత్నాంలోని దాని తుక్కగూళ్ళైన్యాలను వ్యతిరేకంగా అవి దక్షిణ వియత్నాంలో సాగిస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని అంతం చేయడానికి ఉత్తర యుద్ధాన్నిరక్షణమేతరతగా అంతంచేయడానికి దమన సాగిస్తున్నహోరాటానికిసహాయ సహకారాలను అందిస్తున్న బోషిస్టు చేలాలను మన దేశం కృతజ్ఞత తెలుపుతూ వుంది."

ఉత్తర వియత్నాం ప్రతిఘాతాలు అత్యంత తీవ్రతరం జరుగుతుంనవి. ఇవి అత్యంత జటిలమైన పరిణామానికి అవుతాయని చెప్పారు.

# అమెరికా గూఢచారి సంస్థ దారుణ చర్యలు

## 'న్యూయార్క్ టైమ్స్' వెల్లడించిన రహస్యాలు

న్యూయార్క్, ఏప్రిల్ 26

ప్రపంచ వ్యాపితంగా అమెరికా గూఢచారి సంస్థ సాగిస్తున్న దారుణమైన చర్యలను కొన్నింటిని "న్యూయార్క్ టైమ్స్" నేడు వెల్లడించింది.

1950 లో విమానాలద్వారా ఉత్తర బర్మా అడవులలో కొమింగ్‌టాంగ్ మూక సైనికులను దింపించింది ఈ గూఢచారి సంస్థే. కొమింగ్‌టాంగ్ సైనికులను బర్మాలో ప్రవేశపెట్టడంద్వారా చైనాను రెచ్చగొట్టడం ద్వారా చైనా దళాలు తిప్పలుపెట్టేటట్లు చేయడమన్నదే ఆ పథకం అని ఆ పత్రిక వివరించింది.

అయితే, అమెరికా గూఢచారి సంస్థ భారత ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూను హత్య చేయించడానికి ప్రయత్నించిన మాట మాత్రం నిజం కాదని ఆ పత్రిక పేర్కొన్నది.

అఫ్రికా-ఆసియా దేశాలు మన సంబంధాలను మరింత గట్టిపరచుకోవాలని చాలా మంది సభ్యులు దాక్కి చెప్పారు.

# నెల్లూరు పింగాణీ ఫ్యాక్టరీ కార్మికుల అరెస్టు

## కార్మికుల కష్టార్జితాన్ని ఎగవేయజూస్తున్న యజమానులకు పోలీసుల వత్తాసు

(విశాలాంధ్ర విలేకరి)

నెల్లూరు, ఏప్రిల్ 26

నెల్లూరు పింగాణీ ఫ్యాక్టరీ మేనేజమెంటు తమకు చెల్లించవలసిన 36 వేల రూపాయల బకాయిని చెల్లించవలసిందిగా డిమాండ్ చేస్తూ పింగాణీ ఫ్యాక్టరీ గేటుముందు పికెటింగ్ ప్రారంభించిన నెల్లూరు పింగాణీ కార్మికుల మొదట దళంలోని అడుగుపై శ్రీ కార్మికులను నిన్న పోలీసులు అరెస్టుచేశారు.

అరెస్టు చేయబడిన వారిలో, శ్రీమతి చింతల చెంకయమ్మ, పత్తంగి చిన్నమ్మ, దాహాయి లక్ష్మమ్మ, బట్టి అగ్నేశమ్మ, ఎ. శాంతమ్మ, వారాట అదెమ్మ వున్నారు.

ఫ్యాక్టరీలో తయారుచేయబడిన వస్తువులను బయటకి పోనీయకుండా ఆపివేసేందుకు యీ పికెటింగ్ జరుపుతున్నారు.

గత అయిదు రోజులుగా కార్మికులు ఈ ఆందోళనను ప్రారంభించి, నిన్న పికెటింగ్ ప్రారంభించారు. 208 పారిశ్రామిక చట్టం ఈ మేనేజమెంటు 36 వేల రూపాయలు బకాయి చెల్లించవలసివుంది. మేనేజమెంటు ఈ బకాయిని చెల్లించడంకా ఎగవేయదలచుకున్నది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడపు ప్రాంతాలలో 12 రోజులపాటు పర్యటించి నేడిక్కడికి వచ్చారు.

కంబాంబే, టోంగోగిర్, సంబాల్‌పూర్, ధెన్కానల్ జిల్లాలో కనీసం 17 మంది అకలి చావులకు బలి అయ్యారని తాను పరిశీలించి నిర్ణయించుకొన్నానని అయన ఇక్కడ విలేకరులతో చెప్పిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రంలో ప్రస్తుత కరువుపై దూసపులు కృత్రిమంగా సృష్టించేసేనని, శాసనసభ్యులు శాసనసభలోనూ, బయటాలోనూ గత సంవత్సరం అర్థోబరు, నవంబరు మాసాల్లోనే ప్రభుత్వానికి హెచ్చరికలు చేశారని ఆ హెచ్చరికలను ప్రభుత్వం దృష్టిలోకి తీసుకొని వుంటే పరిస్థితి ఇంత తీవ్రమవడం ధరించి వుండేది కాదని అయన అన్నారు.

ఈ కరువు ప్రాంతాల్లో సుమారు పదిహేనుమంది ప్రజలు, ప్రత్యేకించి వ్యవసాయ కార్మికులు 6, 7 రోజులుగా ఆకలు, దుంపలు ఉడకబెట్టుకొని తింటూ వుండడం తాను కండ్లార చూచానని అయన అన్నారు.

# ఒరిస్సాలో ఆకలి చావులు

## అసంఖ్యాకంగా వున్నాయని తిరుగుబాటు కాంగ్రెసు నాయకుని ప్రకటన

భువనేశ్వర్, ఏప్రిల్ 26

ఒరిస్సా రాష్ట్రంలోని కరువు ప్రాంతాల్లో అసంఖ్యాకంగా ఆకలిచావులు సంభవిస్తున్నాయని రాష్ట్ర తిరుగుబాటుకాంగ్రెస్ వాదుల రాష్ట్రకమిటీ అధ్యక్షుడు, ప్రస్తుత శాసన సభ్యుడు శ్రీ పవిత్ర మోహన్ ప్రధాన్ నేడిక్కడ వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కరువు ప్రాంతాలలో 12 రోజులపాటు పర్యటించి నేడిక్కడికి వచ్చారు.

కంబాంబే, టోంగోగిర్, సంబాల్‌పూర్, ధెన్కానల్ జిల్లాలో కనీసం 17 మంది ఆకలి చావులకు బలి అయ్యారని తాను పరిశీలించి నిర్ణయించుకొన్నానని అయన ఇక్కడ విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రంలో ప్రస్తుత కరువుపై దూసపులు కృత్రిమంగా సృష్టించేసేనని, శాసనసభ్యులు శాసనసభలోనూ, బయటాలోనూ గత సంవత్సరం అర్థోబరు, నవంబరు మాసాల్లోనే ప్రభుత్వానికి హెచ్చరికలు చేశారని ఆ హెచ్చరికలను ప్రభుత్వం దృష్టిలోకి తీసుకొని వుంటే పరిస్థితి ఇంత తీవ్రమవడం ధరించి వుండేది కాదని అయన అన్నారు.

ఈ కరువు ప్రాంతాల్లో సుమారు పదిహేనుమంది ప్రజలు, ప్రత్యేకించి వ్యవసాయ కార్మికులు 6, 7 రోజులుగా ఆకలు, దుంపలు ఉడకబెట్టుకొని తింటూ వుండడం తాను కండ్లార చూచానని అయన అన్నారు.

# అభ్యుదయకర పార్టీలతో పొత్తు

## కేరళ కర్షక తొలిబాలీ పార్టీ సంసిద్ధత

త్రిచూరు, ఏప్రిల్ 25

కేరళలో కాంగ్రెసును ఓడించేందుకు అవసరమయ్యే రాజకీయపార్టీలతో రానున్న జనరల్ ఎన్నికలలో ఒప్పందం చేసుకొనడానికి కేరళ కర్షక తొలిబాలీపార్టీ నేడు తన సంసిద్ధతను వ్యక్తంచేసింది.

తొలిబాలీ పార్టీ నాల్గవ సాంవత్సరిక సమావేశాలు నిన్న జరిగింది. అభ్యుదయ రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకొనడానికి పరిశీలన జరపాలని ఆ సమావేశం తీర్మానించింది.

అమోఘమైన ఉమ్మడి కార్యక్రమం ప్రాతిపదికపై కాంగ్రేసేతర పార్టీలతో పొత్తు పెట్టుకొని సంప్రదాయాన్ని ఏర్పాటుచేయాలని మరో తీర్మానాన్ని ఆమోదించింది.

ఉమ్మడిప్రధానమైన కాంగ్రెసును ఓడించడానికి కమ్యూనిస్టులతో పొత్తుపెట్టుకొనడంలో తప్పులేదని ఆ తీర్మానంలో తెలిపారు.

ఎన్. డి. పోలు తలపెట్టిన హర్తాలు సమ్మెలు నైతిక కోపాలను అందిస్తాయని ఎటో తిర్మానాన్ని సమర్థించ అమోదించింది.

# పాక్ ప్రజలు అమెరికాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారట

## పాక్-చైనా సంబంధాల గురించి పెకింగ్ రేడియో ప్రసారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

చైనాను వ్యతిరేకించడానికి భారతదేశంతో చేతులు కలపవలసినదని అమెరికా రక్షణ మంత్రి మాక్నమారా ఇటీవల పాకిస్తాన్‌కు చేసిన సూచనను పాక్ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తారని పెకింగ్ రేడియో నేడు పేర్కొన్నది.

భారత - పాక్ దేశాలు సమాధానపడిన పాకిస్తాన్ చైనాలో పొట్టు కట్టడానికి ఇతర కారణాలేవీ ఉండవని మాక్నమారా ఈ నెల 20 వతేదీన అమెరికా సెనేట్ విదేశాంగసంబంధాల కమిటీతో చెప్పినట్లు ఈ రేడియో పేర్కొన్నది.

అమెరికా పాలకులు శాంతి దూతల్లా నటిస్తూ, ప్రమాదకరమైన, అక్రమమైన పద్ధతులతో పాక్-భారతదేశాలనుగాజీపడమని చేసే విజ్ఞప్తులను పాక్ ప్రజానీకం మోసపోవని రాపల్పిండినుండి వెలువడే ఒక పత్రిక సంపాదకీయం రాసినట్లు ఈ రేడియో ఉపహరించింది.

పాక్-చైనా మైత్రి ఏదో అవసరంకొద్దీ ఏర్పడింగినదని ప్రతి పాకిస్తాన్ పౌరునికి తెలుసు, ఈ మైత్రి శాశ్వతం. అని ఈ సంపాదకీయం పేర్కొన్నది.

మరొక పాక్ దినపత్రిక 'మాయిరక్ష్' సంపాదకీయాన్నిగూడా పెకింగ్ రేడియో ఉపహరించింది.

పాకిస్తాన్ దురాక్రమణను గురైనకాలంలో చైనా, పాకిస్తాన్‌కు గట్టి సహాయం చేసిందనీ, ఆఫ్రో ఆసియా దేశాలను తన చెప్పుచేతలక్రింద ఉంచుకోవాలన్ని అమెరికా కాంక్షలను చైనా పెద్ద ప్రమాదకరంగా పరిణమించినందుకే చైనా చుట్టూ ఒక విద్రోహ వలయాన్ని సృష్టించడానికి అమెరికా ప్రయత్నిస్తున్నదన్న విషయం పాకిస్తాన్‌కు తెలుసునని ఈ పత్రిక రాసింది.

# ట్రాఫిక్ నిబంధనలను నేర్చుకుంటూ ప్రాణం పోగొట్టుకున్న విద్యార్థులు

అస్సె (బెల్జియం), ఏప్రిల్ 25

రహదారి భద్రత నిబంధనలను గురించి నేర్చుకుంటున్న ఒక పాఠశాల విద్యార్థుల బృందంమీదుగా ఒక వాన్ దూసుకుపోయిన ఫలితంగా 11 మంది విద్యార్థులు మరణించారు. మరో ముగ్గురు గాయపడ్డారు.

వారికి రోడ్డు నిబంధనలనుగురించి బోధిస్తున్న ఉపాధ్యాయుడు సైతం తీవ్రంగా గాయపడ్డారు. విద్యార్థు లందరు 7. 8 సంవత్సరాల లోపువారే. రోడ్డుకు ధ్రువంగా ఎలా దాటాలో అన్నదానిగురించి ఉపాధ్యాయుడు బోధిస్తున్న సమయంలో ఒక వాన్ రోడ్డు మీద నుండి దూసుకొచ్చి పేవ్‌మెంట్ మీద నిలిచివున్న విద్యార్థులపైకెక్కింది. వెళ్ళింది ఈ వాన్ డ్రైవరు తప్పుగా కారు తొలుపున్నట్లు నిర్ధారణ అయిన వెంటనే అరెస్టు చేశారు.

# భారత్ - పాక్ యుద్ధానికి మూలం అమెరికా ఆయుధాలే

## మాజీ రాయబారి గాల్‌బ్రైత్ విమర్శ

వాషింగ్టన్, ఏప్రిల్ 25

పాకిస్తానుకు అమెరికా ఆయుధ సహాయం చేసిన కారణంగానే గత సంవత్సరం పాక్-భారత దేశాలమధ్య సంఘర్షణలు సంభవించాయని, అమెరికా పాకిస్తానుకు ఆయుధ సరఫరా చేసి వుండకపోయినట్లయితే పాకిస్తాన్ సైనిక పర్యటనద్వారా సమస్యల పరిష్కారానికి ప్రయత్నించి ఉండేదికాదని భారతదేశంలోని అమెరికా మాజీ రాయబారి జాన్ కెన్నెత్ గాల్‌బ్రైత్ నే డిక్కడ అన్నారు.

గాల్‌బ్రైత్ అమెరికా సెనెట్ విదేశాంగ వ్యవహారాల కమిటీలో ప్రసంగిస్తూ అమెరికా చేసే సైనిక సహాయం కమ్యూనిస్టులను వ్యతిరేకంగా ఉదేశించబడినదని, కాని, పాకిస్తాన్ విషయంలో అక్కడి స్థానిక ప్రజలు తమ పాత కక్షలను తీర్చుకునేందుకే అమెరికా సైనిక సహాయాన్ని తీసుకున్నట్లు నిరూపితమైందని అన్నారు.

గాల్‌బ్రైత్ ఇలా అన్నారు :

"మనం చేసిన ఆయుధ సరఫరా కారణంగా గత ఆరేడు కాలంలో భారత-పాక్ దేశాలమధ్య యుద్ధం సంభవించింది. కాశ్మీర్ సమస్య మంచిచెడ్డలను గురించిగాని, కాశ్మీరుపై పాకిస్తానుకు గల హక్కులను గురించిగానినేనుమాట్లాడటంలేదు. మనంపాకిస్తానుకు అయుధాలను సప్లయి చేసి వుండకపోతే, పాకిస్తాన్ సైనిక పరిష్కారానికై ప్రయత్నించి ఉండేది కాదు."

"ఇంకా విధ్వంసం కలిగించే విషయం చేయడంటే, ఏ సోవియట్ దేశ ప్రజలను వ్యతిరేకంగానైతే ఈ ఆయుధ సరఫరా కావించామో వారే భారత - పాక్ సంఘర్షణలను నివారించేందుకు ముందుకు వచ్చి ఒప్పందాన్ని కుదిర్చారు."

అభివృద్ధి చెందుతున్న దేశాలకు అమెరికాచేసే సైనిక సహాయంలో దాగా కోత

# మెండరు నోటీసు

తి 30-4-1966 న రేపు సాయంత్రం 4 గంటలలోగా వాటరు సప్లయి సదుపాయం నిమిత్తం కేటాయించిన మెండర్లు యీ దినపత్రికలు చేసినవారికే స్వీకరింపబడవు. అదే రోజు సాయంత్రం 4-30 గంటలకు తెరవబడును. సదరు సదుపాయం సప్లయి నిమిత్తం రు. 100-00 లు ధరావత్తు చెల్లించవలెను. మిగతావివరములు వాల్యాలయము పని నేయుచోటనుండు తెలుసుకొనవలెను.

(సం) యమ్ పుల్లయ్య

స్పెషల్ ఆఫీసరు

తమలపాకులతోటల కార్యాలయము

తి 21-4-1966

# ప్రకటన

పశ్చిమ గోదావరిజిల్లా పైడిపర్రు నుండి 20,000 టన్నుల బంగాళదుంపలు (S. L. O. 16) ధాన్యపు విత్తనములను ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారు ధాన్యపు Maximum price control order క్రింద నిర్ణయించిన రేటు చొప్పున మా స్పెసిఫికేషనుప్రకారమున్నూ, మధ్యప్రదేశ్ గవర్నమెంటు ఆఫీసర్లచే జరుపబడిన 80% Germination test కు బోడియాన్ను ద్వారా భారతీయ ఆహార సంస్థ తరఫున సేకరించి, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి సరఫరా చేయుటకు ఏజెంట్లు నియమించబడుదురు. ఏజెంట్లుగా నియమించబడువారు సరుకును F. O. R కెలవతే ఇవ్వవలయును. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారిచే నిర్ణయించబడి, ప్రస్తుతము అమలులో వున్న సంచి రేటును, రవాణా ఛార్జీలు ఏజెంట్లు ఇవ్వబడును. ఈ ఛార్జీలు కాక క్వింటాలు 18 రు. 9-00 చొప్పున మార్జిను యివ్వబడును. ధాన్యముమీద ఏజంటు చెల్లించవలసిన Purchase tax భారతీయ ఆహార సంస్థ బట్టిచేయును. పై షరతులకు లోబడి ధాన్యపు విత్తనములు సేకరించి, కాల్పొరేషన్ ద్వారా మధ్యప్రదేశ్ గవర్నమెంటుకు ఎగుమతి చేయగోరుతాను. ఎంత ధాన్యమును కొని సప్లయి చేయుదునో తెలియపర్చుచూ. పశ్చిమ గోదావరి జిల్లా మేనేజరుగారికి వెంటనే దరఖాస్తులు పంపవలయును.

కె. సత్యనారాయణ,

డిస్ట్రిక్ట్ మేనేజరు,

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా,

తాడేపల్లిగూడెం.



Apcolite
PLASTIC EMULSION PAINT
ఏపీకొలైట్
ప్లాస్టిక్
ఎమల్షన్
• ఒక గంటలో ఆరిపోయింది
• కడిగి దగినది
• సుందరమైన మెరుపుతో మెరిసేది
• రంగు వేసిన చోటంతా వాసన వుండదు
• 39 చుట్టుపు మరియు తేలికగుండెలో గలదు.
ఎక్కడ రంగు కావలెనో అక్

# దక్షిణాది రాష్ట్రాల మధ్య విద్యుత్ మార్పిడికి 'గ్రిడ్'

## వచ్చే ఏడు ప్రారంభమౌతుందని శ్రీ కె.ఎల్.రావు ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 25

విద్యుచ్ఛక్తి కొరతను తీర్చడానికి దక్షిణాది రాష్ట్రాల మధ్య విద్యుత్ మార్పిడికి ఒక 'గ్రిడ్'ను ఏర్పరచడానికి దక్షిణాది రాష్ట్రాల విద్యుత్‌బోర్డు సమావేశం నేడిక్కడ నిర్ణయించింది.

ప్రణాళికాలోపంవల్లనే విద్యుత్ కొరత ఏర్పడిందని కేంద్ర జల విద్యుత్‌శాఖ మంత్రి డా॥ కె. ఎల్. రావు నేడిక్కడ వాణిజ్య మండలి సమావేశంలో వెల్లడించారు.

దక్షిణాది రాష్ట్రాలమధ్య ఏ రాష్ట్రంలోనైన విద్యుత్‌కొరత ఏర్పడితే మిగులు రాష్ట్రంనుండి ఆ కొరతను తీర్చేందుకు అనుకూలమైన విద్యుత్ ప్రసారలైన్లనునిర్మించాలని దక్షిణాది రాష్ట్రాల విద్యుత్‌బోర్డు సమావేశం నిర్ణయించింది. ఈ బోర్డులో ఆంధ్ర, కేరళ, మద్రాసు, మైసూరు రాష్ట్రాల విద్యుత్ బోర్డులు ఉన్నాయి.

నేటిసమావేశానికి దక్షిణాదినాలుగురాష్ట్రాల విద్యుత్‌బోర్డుల చైర్మన్‌లు, చీఫ్ ఇంజనీర్లు, కేంద్రజలవిద్యుత్ కమిషన్ ప్రతినిధి హాజరైనారు. ఈ సమావేశాన్ని కేంద్ర జల విద్యుత్ శాఖామంత్రి డా. కె. ఎల్. రావు ఏర్పాటు చేశారు.

సమావేశానంతరం శ్రీ కె. యల్. రావు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కొత్తగూడెం, శరావతి, నైవేలి విద్యుత్కేంద్రాల విస్తరణ పథకాలు, తుంబా విద్యుత్కేంద్రం పూర్తి అయినప్పుడు 1966-67 సంవత్సరానికి విద్యుత్ కొరత పెద్దగా ఉండదని చెప్పారు. రాష్ట్రాలమధ్య విద్యుత్ మార్పిడికి సంబంధించిన అరు విద్యుత్ లైన్లనిర్మాణానికిఅత్యంత ప్రాధాన్యం ఇవ్వబడుతుందనీ, వీటినిర్మాణం సాధ్యమైనంత త్వరలో పూర్తి అవుతుందని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు. కేరళ మద్రాసు విద్యుత్ వ్యవస్థను కలుపడానికి కేరళలోని పంబా నుండి; నల్లదాసులోని మధురవరకూ 220 కిలోవాట్ల విద్యుత్‌లైన్ నిర్మించబడుతుంది. శరావతి-హుబ్లీ-మునీరాబాద్ మధ్య 220 కిలోవాట్ల లైను నిర్మించబడుతుంది. ఈ లైను ఆంధ్రా మైసూరు రాష్ట్రాల మధ్య సంబంధాలను ఏర్పరుస్తుంది. ఆంధ్రా మద్రాసు విద్యుత్ వ్యవస్థను కలుపడానికి వీలుగా కడప - సింగరాపేటల మధ్య 220 కిలోవాట్ల విద్యుత్ లైను నిర్మించబడుతుంది. షిమోగా - మంగుళూరు మధ్య 220 కిలోవాట్ల లైను, షాదాబ్, హైదరాబాద్‌ల మధ్య 110 కిలోవాట్ల లైను నిర్మించబడతాయి.

షాబాద్ వద్ద అసోషియేటెడ్ సిమెంట్ కంపెనీ ఉత్పత్తిజేయుచున్న అదనపు విద్యుచ్ఛక్తిని హైదరాబాద్‌కు సరఫరా చేయడానికి అదనంగా 220 కిలోవాట్ల విద్యుత్ లైను నిర్మించబడుతుందని ఆయన చెప్పారు. ఈ విద్యుత్ లైనును ఏ పాయింట్‌వద్ద కలుపవలసినది కేంద్ర జల విద్యుత్ కమిషన్ పరిశీలిస్తుంది. ఈ అరు లైన్లను ప్రణాళికేతర పథకాలక్రింద మంజూరు చేశారు. తదుపరిరాష్ట్రాలలో ఇంటర్‌కనెక్షన్ నిర్మాణ వ్యయాన్ని ఆయా రాష్ట్రాలే భరిస్తాయి. ఈ లైన్లు ఈ సంవత్సరం డిసెంబరు అఖరు నాటికి, వచ్చే సంవత్సరం మార్చి అఖరుకూ పూర్తి అవుతాయని శ్రీ కె. ఎల్. రావు చెప్పారు.

### వాణిజ్యమండలి కార్యవర్గ సమావేశంలో ప్రసంగం

కేంద్ర జలవిద్యుత్‌శాఖామంత్రి శ్రీ కె. ఎల్. రావు నేడిక్కడ వాణిజ్యమండలి సమావేశంలో ప్రసంగిస్తూ విద్యుచ్ఛక్తి అభివృద్ధి పథకాలకు ప్రణాళికా కేటాయింపుల్లో కొతపట్టే ఉన్నతస్థాయి ధోరణికి విచారం ప్రకటించారు. ఈ ధోరణి మన దేశంలో విద్యుచ్ఛక్తి అభివృద్ధికి ఎక్కువగా నష్టం కలిగిస్తుందన్నారు. ఘనదేశంలో నెలకొల్పిన విద్యుదుత్పాదక శక్తి మొత్తం బ్రిటన్‌తో పోల్చినప్పుడు మూడో వంతు మాత్రమే వున్నదనీ, మన దేశం విద్యుదుత్పత్తిలో ప్రారంభ దశలోనే వున్నదనీ ఆయన చెప్పారు. విద్యుదుత్పత్తి దాదాపు నాలు మాత్రంగా ఉన్న దేశంలో విద్యుత్ లోడ్ సర్వే జరపడం అర్థరహితమన్నారు.

ప్రతి సంవత్సరం విద్యుదుత్పత్తిని రెట్టింపు చేయడం మినహా ఎట్టి సౌకర్యం కల్పించడంలేదన్నారు. దేశావసరాలకు సుశక్తమైన తీవ్రతంలేదన్నారు.

విద్యుదుత్పత్తిపంపిణీ ఒకకేంద్రసంస్థ యాజమాన్యంలో ఉండడం అవసరమని చెప్పారు. అయితే తమప్రభుత్వం ప్రధానంగా చూచుకొన్నరాష్ట్రాలు ఇందుకు అంగీకరించడం పోయిన్నన్నారు. ప్రజా సామ్యం అంటే తప్పుడు అవగాహన ఉన్నదని చెప్పారు. ఒక కేంద్ర సంస్థ యాజమాన్యాన విద్యుదుత్పత్తి జరిగితే చాలా మొత్తం పొదుపు అవుతుందని దీనివల్ల విద్యుచ్ఛక్తి రేట్లు తగ్గుతాయనీ, సమర్థత పెరుగుతుందనీ అయిన అన్నారు. విద్యుత్ రేట్లు దేశమంతటా ఒకే విధంగా వుండాలన్నారు.

ప్రస్తుతం వ్యవసాయానికి దేశంలో ఉత్పత్తి అవుతున్న విద్యుచ్ఛక్తిలో కేవలం ఐదు శాతం మాత్రమే ఉపయోగించబడుతుందనీ, కనీసం 30 శాతం విద్యుచ్ఛక్తినైనా వ్యవసాయానికి కేటాయించాలనీ ఆయన అన్నారు. పరిశ్రమలు కంటే వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్ రేట్లు చాలా హెచ్చుగా వున్నాయని చెప్పారు. పరిపాలన, యాజమాన్య సామర్థ్యాన్ని పెంచి విద్యుత్ రేట్లను తగ్గించేందుకు లోపభూయిష్ఠ సిపడినగా ఆయన ఇంజనీర్లకు విజ్ఞప్తి చేశారు.

విద్యుచ్ఛక్తి అభివృద్ధి పట్ల క్రియాశీల దృక్పథం అవసరమని విజ్ఞప్తి చేశారు. దేశంలో వ్యవసాయ రంగం, పరిశ్రమల అభివృద్ధికి విద్యుచ్ఛక్తి మూలాధారమని గ్రహించాలనీ, ఇది మాత్రమే దేశాన్ని ముందుకు కొనిపోగలదని ఆయన అన్నారు.

విద్యుత్ పరిశోధనకు ఎక్కువఅవకాశాలు ఉన్నాయనీ మన యువ ఇంజనీర్లు చాలా శక్తివంతులనీ, వారు పరిశోధన పరిశ్రమలను అవరణలో పెట్టాలనీ ఆయన అన్నారు.

## బిట్రగుంట స్టేషన్‌లో 101 సంచుల బియ్యం పట్టివేత

నెల్లూరు, ఏప్రిల్ 24

రేణిగుంట - కాకినాడ ప్యాసింజరైలులో బిట్రగుంట స్టేషన్‌వద్ద టిక్కెట్టు ఎగ్జామినర్ 101 సంచుల బియ్యాన్ని పట్టుకొన్నారు.

ఈ బియ్యాన్ని ఒక మహిళతోసహా 21 మంది యితర జిల్లాలకు దొంగతనంగా తరలిస్తూవుండగా పట్టుకొన్నారని తెలుస్తున్నది. వీరందరినీ మెజిస్ట్రేటు ఎదుటించి 30 నుండి 60 రూపాయలవరకు శిక్ష వేశారు.

## ఫాక్టరీలలో వినిమయ సహకార స్టోర్సులు

### కేంద్ర ప్రభుత్వ పథకం

అలహాబాదు, ఏప్రిల్ 24

మూడు వందలమంది కార్మికులకు పైగా వున్న ఫ్యాక్టరీలలో వినిమయ సహకార స్టోర్సులు తెరవడానికి కేంద్ర ప్రభుత్వం ఒక పథకాన్ని తయారు చేసిందని కేంద్ర కార్మిక శాఖ ఉపమంత్రి షాన్ వాజ్ ఖాన్ నేడిక్కడ తెలిపారు.

నేడిక్కడ కార్మికసంక్షేమ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ ఖాన్ ప్రతి కార్మికుడు యీ సహకార స్టోర్సులో 10 రూపాయల భాగాన్ని కొని సభ్యుడుగా చేరవచ్చునని సభ్యుల ప్రావిడెంటు ఫండునుండి యీ డబ్బు తీసుకోబడుతుందని అన్నారు. కార్మికులు పెట్టిన పెట్టుబడికి సమానంగా యజమాని పెట్టుబడి పెట్టవలసి వుంటుందని అయిన అన్నారు.

సహేతుకమైన ధరలకు కార్మికులకు కావలసిన వస్తువులుదొరుకుతాయని అన్నారు.

## శాసనమండలికి కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయంపై రాజకీయ వర్గాల భావన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 25

వచ్చే జూన్‌మాసంలో స్థానిక సంస్థలనుండి శాసన మండలిలో ఏర్పడే ఖాళీలకు అభ్యర్థులను ఎన్నికచేయడంలో ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలకమిటీ చేసిన నిర్ణయాలు ప్రస్తుత కాంగ్రెస్‌లోని ముఠాలమధ్యగల తగాదాలను, ఘర్షణలను వాయిదా వేసే పోరణిలో చేయబడినాయని ఇక్కడ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అయితే ప్రస్తుతానికి ఏదో ఒకరకంగా గండం గడిచి గట్టెక్కినట్లు కన్పడినా, రాష్ట్ర కాంగ్రెస్‌లో అంతర్గత వీరోలు తప్పవని ఇక్కడివారు భావిస్తున్నారు. మంత్రి శ్రీ వి.సి. సుబ్బారెడ్డి, శ్రీ సంజీవయ్య గ్రూపులు కలిసి వ్యవహరిస్తున్నారనే వాదన దృష్ట్యా ప్రదేశ్ ఎన్నికల కమిటీలో కొత్త కొత్త కలయికలు సంభవమని రాజకీయ వర్గాలు భావించాయి.

అయితే మంత్రి సుబ్బారెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగార్లు బహిరంగ సంఘర్షణకు దిగకుండా నివారించేందుకు ప్రయత్నిస్తున్న శ్రీ సంజీవరెడ్డి సలహాగట్టుకొని ఈ సమావేశానికి హాజరయ్యారు.

ప్రస్తుత శాసనమండలి సభ్యులనే ఎక్కువ సందర్భాలలో తిరిగి అభ్యర్థులుగా నిర్ణయించాలని ప్రతిపాదించడంద్వారా శ్రీ సంజీవరెడ్డి రెండుముఠాలకు నష్టంలేనిరీతిగా, తెలివిగా వ్యవహరించారు.

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలలో రెండు ముఠాలకు చెందిన అభ్యర్థులు సమానంగా వుండడంలో, ఎవరికీ బాధ అనిపించలేదు. కర్నూలు జిల్లాలలో కూడా ఇదే పరిస్థితి. శ్రీ పిడతల రంగారెడ్డి ఇప్పుడు శ్రీ సంజీవరెడ్డి మనిషిగా పరిగణింపబడుతుండగా, శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి శ్రీ సంజీవయ్య పక్షన వున్నట్లు తెలుస్తున్నది.

అనంతపూర్ నుండి పరిషత్ వైస్ చైర్మన్‌గా వుండ అభ్యర్థిగా ఎన్నికచేయబడిన వ్యక్తి దాదాపు అనామకుడే. ఇక చిత్తూరు నుండి ఎన్నికచేయబడిన వ్యక్తి శ్రీ తిమ్మారెడ్డి అనుయాయునిగా చెప్పబడుతున్నారు. ఇదే జిల్లానుండిమరొకరిని ప్రదేశ్ కాంగ్రెస్‌అధ్యక్షుని సంప్రదించి ముఖ్యమంత్రి నిర్ణయించవలసివచ్చింది. ఈ విషయంలో మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డిని కూడా ముఖ్యమంత్రి సంప్రదించనున్నట్లు తెలుస్తున్నది.

అదే విధంగా కడపనుండి ఒక అభ్యర్థిని కూడా ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా పరిషత్ అధ్యక్షులతో సంప్రదింపుం అనంతరం నిర్ణయించవలసి వుంది. అభ్యర్థుల నిష్పత్తి యం ఏకగ్రీవంగాజరిగినట్లు చెప్పబడుతున్నా, ఒక అభ్యర్థి ఎన్నిక విషయంలో ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీలో విభేదాలు పొడసూపినట్లు తెలియవస్తున్నది.

కర్నూలుజిల్లా నుండి శ్రీ మద్దూరి సుబ్బారెడ్డికి స్థానం కల్పించేందుకు ప్రస్తుతం సభ్యుడుగా వున్న వెంగళరెడ్డిని పదవిత్యాగం చేయవలసిందిగా ప్రతిపాదనను మంత్రి చెన్నారెడ్డి, మరొకరు వ్యతిరేకించినట్లు తెలుస్తున్నది. శ్రీ వెంగళరెడ్డికే ఆ స్థానాన్ని ఇవ్వాలని వారు పట్టుబట్టారని, అయితే కమిటీలోని నిగతా 8 మంది ఈ ప్రతిపాదనను వ్యతిరేకించి శ్రీ మద్దూరి సుబ్బారెడ్డికే సీటు ఇవ్వాలని వాదించినట్లు తెలుస్తున్నది.

## ఆంధ్రలో మరొక 51 మంది డిటెన్యూల విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 25

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి చెందిన మరొక 51 మందిని విడుదలచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీచేసింది.

వీరితో ఇప్పటివరకు విడుదలైన వారి సంఖ్య 168 కి పెరిగింది. ఇంతకుముందు వారు ఇట్లుగా మొత్తం 117 మంది విడుదల కావడం.

మార్క్సిస్టు కమ్యూనిస్టులలో ఇంకా 50 మందికి పైగా నిర్బంధంలో ఉన్నారు.

ఈ క్రింద పేర్కొన్న 51 మంది విడుదలకు రాష్ట్రప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీ చేసింది.

వీరిలో ఇద్దరు శాసనసభ్యులు - శ్రీ ఎన్. వెంకటస్వామి, శ్రీ గంజి రామారావుగారలు ఉన్నారు.

మిగిలిన వారి పేర్లు ఇవి:

శ్రీయుతులు ఎన్. వి. భాస్కరరావు, టి. సత్యనారాయణ (హైదరాబాద్) గోపందప్పనాయుడు, దండే సుబ్బన్న, బాబూదేవరెడ్డి (కడప), ఎన్. వెంకటరావు, నరెళ్ళ రామారావు (తూర్పుగోదావరి). గారపాటి సత్యనారాయణ సీనియర్), గారపాటి సత్యనారాయణ (జూనియర్), మైలవరపు రామారావు (పశ్చిమగోదావరి).

శ్రీయుతులుకొంగరకోటయ్య, సింహాద్రిసాయిరెడ్డి, రావిహైహారావు, అందుటిఅంజనేయులు, కొల్లా సుబ్బారెడ్డి, బొడ్డు కమలయ్య, జి. శివబసివిరెడ్డి, కొప్పుల ఫిలిప్స్, కొండ్రగుంట వెంకటేశ్వర్లు, పసుమర్తి నాగేశ్వరరావు, సరహరిసెట్టి వెంకటస్వామి, వేమూరి సుబ్బారావు (గుంటూరు), వి. నాగేశ్వరరావు, టి. వి. ఆర్. చంద్రం (ఖమ్మం), గంజి రామారావు, ఎలిసెట్టి నాగభూషణం, ఏ. వి. సుబ్బారావు, అట్లూరి శ్రీమన్నారాయణ, మూలపనేని శేషగిరిరావు, ఉప్పులేటి ప్రసాదరావు, బూరాడ సీతారామయ్య, ఎం. పోతరాజు, మల్నీడి హనుమంతరావు, ఎం. వెంకటరత్నం (కృష్ణా).

నాంధ్ల సుబ్బారెడ్డి (కర్నూలు). బంపనరసింహులు, అరిబంత లక్ష్మీనారాయణ, దుంపల పుల్లారెడ్డి (నెల్లూరు), చాగంరెడ్డి సర్కింహారెడ్డి, బాదం వీరారెడ్డి, ఎస్. ఎల్. నారాయణ. డాక్టర్ జెట్టి శేషారెడ్డి. రామచెంచయ్య, బి. రమణయ్య (నెల్లూరు), అన్నే నారాయణరావు (హైదరాబాద్), వాసిరెడ్డి వెంకటప్పయ్య (విశాఖపట్నం). పి. రామనరసయ్య, టి. సరహరి. సిహెచ్. యాదగిరిరావు, పి. కట్టమల్లు (వరంగల్లు).

## సైగాన్‌లో మూడు వేలక్రైస్తవులప్రదర్శన

### ప్రధాని కి ప్రభుత్వం చేతగానిదని నిరసన

సైగాన్, ఏప్రిల్ 24

సైగాన్ నెనిక పాలక మండలి 'అనమద్దులు' 'పరిరక్షందలు' అని నిరసిస్తూ, మూడువేలమంది రోమన్ కాథలిక్ క్రైస్తవులు యీరోజు యిక్కడ ఒక ప్రదర్శన జరిపారు.

ప్రభుత్వం తమవారికి రక్షణ కల్పించలేక పోతున్నదని. ఆ ప్రదర్శన అనంతరం జరిగిన బహిరంగసభలో పలువురు వక్తలు ప్రధాని కీసి విమర్శించారు.

సైగాన్‌కు 5 మైళ్ళలోవున్న మరో చిన్న పట్టణంలో కూడా యిలాంటిదే మరో ప్రదర్శన జరిగింది.

## సైగాన్ చేరువులో గెరిల్లాల చర్య

సైగాన్, ఏప్రిల్ 24

నిన్నరాత్రి సైగాన్‌కు 11 మైళ్ళదూరంలో ఒక వంతెన మిలుముద వియత్‌కాంగ్ గెరిల్లాలు దాడిచేసి, దానిని ధ్వంసంచేసివేశారు. ఫ్యాక్టరీకి కాపలావున్న సైగాన్ ప్రభుత్వపోలీసులు కొందరిని చంపివేశారు. ఫ్యాక్టరీలోని కొంత సరుకును వారు తమ వెంట తరలించుకుపోయారు.

ఉత్తర వియత్నాంలో నిన్న ఒకచోట అమెరికన్ జెట్ విమానాలూ, దక్షిణ వియత్నాం మిగ్ విమానాలకూ మధ్య పోరాటం జరిగి రెండు మిగ్ విమానాలు కూల్చివేయబడినట్లు నేడిక్కడ అమెరికన్ సైనికాధికారులు ప్రకటించారు.

అమెరికావారిని దెబ్బతీసి అమరుచుండెడ అమ్మవారిని ఇంకా సృహలోకి రాలేదు.

అమెరికా పత్తిడులు

# ప్రభుత్వ లొంగుబాటు వైఖరికి ప్రజాస్వామ్యశక్తుల తీవ్రప్రతిఘటన

## రాజమండ్రి పత్రికాగోష్ఠిలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ రాజశేఖరరెడ్డి వివరణ

రాజమండ్రి, ఏప్రిల్ 25

అమెరికా సామ్రాజ్యవాదుల పత్తిడికి భారత ప్రభుత్వం ఒక వైపున లొంగుబాటు తనం ప్రదర్శిస్తూందనీ అయితే అదే సమయంలో భారత ప్రజాస్వామిక శక్తులు ఈ ప్రమాదాన్ని గుర్తించి చాలా గట్టిగా ఈ లొంగుబాటు విధానాన్ని ఎదుర్కొంటున్నాయనీ ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి నిన్నయిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి నిన్నఉదయం రాజమండ్రి కొత్తపేట శ్రీ పొట్టి శ్రీరాములు గ్రంథాలయంలో కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, సానుభూతిపరుల సమావేశంలో జాతీయ అంతర్జాతీయ రాజకీయపరిస్థితులపైన పార్టీ నిర్మాణం వగైరా అంశాలపై సవిస్తరంగా వివరించారు. సమావేశానికి శ్రీ బిట్టూరి ప్రభాకరచౌదరి అధ్యక్షత వహించారు.

అనంతరం జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో శ్రీ రాజశేఖరరెడ్డి ప్రసంగిస్తూ "ఇటీవల భారత ప్రభుత్వ విధానంమీద, రాజకీయంమీద దేశంలోని అభివృద్ధి నిరోధకులు, అమెరికా సామ్రాజ్యవాదుల పత్తిడి ఎక్కువవుతున్నదనీ ప్రపంచ బ్యాంకు గొంతెమ్మ కోర్కెలు ఎక్కువౌతున్నాయనీ ఎరువుల ఫ్యాక్టరివగైరాల విషయంలో ప్రభుత్వంలొంగుబాటుతనంచూపుతోందనీ అన్నారు. కాని భారత ప్రజాస్వామిక శక్తులుఈ ప్రమాదాన్నిగుర్తించి, చాలా గట్టిగా ఈ విధానాన్ని ఎదుర్కొంటున్నవని" అన్నారు. ఈలొంగుబాటు విధానాన్నిప్రజా పుర్యమాలు దేశంలోని వివిధ భాగాలలో కృతనిశ్చయంతో ఎదుర్కొంటున్నాయనడానికి తార్కాణం ఈనాడు ఆ ప్రజాఉద్యమాలు మరింత విశాలంగా, ఉధృతంగా, శక్తివంతంగా ఇంతకుముందు కంటే హెచ్చుగా వుండటమే నన్నారు.

ఈనాటి ఈ ప్రజా ఉద్యమాలలో అభ్యుదయ పక్షాల సంయుక్త కార్యాచరణ దీనికితోడు అభివృద్ధికర కాంగ్రెసు వాదుల కలయికగమనార్హమైన విశేషం..అని అన్నారు.

రాబోయే ఎన్నికలను గురించి మాట్లాడుతూ "అన్నిఅభ్యుదయ పార్టీలతోను, ప్రజాస్వామిక శక్తులతోను, గ్రూపులతోను, అభ్యుదయ వాదులతోను, కలిసి కాంగ్రెసుతో పోరాడి, దాని గుత్తాధిపత్యాన్ని బద్దలు గొట్టడానికి, పార్టీఐక్యతను నిర్మించడానికి కృషి చేస్తుందని, ఈ ఆశయం కోసం మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీతో ఐక్యంచడానికి రావడం కూడాహర్షణీయమని అన్నారు.

"రెండు కమ్యూనిస్టుపార్టీలు ఏనీనమౌతాయనిఅలాగే భారత కమ్యూనిస్టుపార్టీ ఛైర్మన్ పదవినుండి కామ్రేడ్ ఎస్. ఎ. డాంగే తొలగించబడతారని ప్రచారమైన వార్తలు శుద్ధ కట్టుకథలు" అని శ్రీ రాజశేఖరరెడ్డి అన్నారు.

## కామన్వెల్తునుండి భారతదేశం వైదొలగదు

### లోక్‌సభలో స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

కామన్వెల్తు నుండి భారతదేశం వైదొలగాలన్న సూచనను విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో నిరాకరించారు.

భారతదేశం కామన్వెల్తునుండి వైదొలగితే లాభాలకన్న నష్టాలే ఎక్కువగా ఉంటాయని ఆయన అన్నారు.

అయితే ఈ లాభ నష్టాలను గురించి ఎప్పటి కప్పుడు అంచనా వేసుకొంటూ వుండాలి. అని ఆయన అన్నారు. లాభాలకంటే నష్టాలే ఎక్కువగా ఉన్నాయనే అభిప్రాయానికి ప్రభుత్వం గనక వస్తే కామన్వెల్తులో కొనసాగే విషయంపై ప్రభుత్వం తీవ్రంగా పరిశీలించగల దన్నారు.

శ్రీయుతులు యస్. యం. బెనర్జీ, డి. సి. శర్మ అడిగిన ప్రశ్నలకు సమాధానంగా పైదే శాంగ మంత్రి పై సమాధాన మిచ్చారు. భారత - పాక్ సంఘర్షణ సమయంలో బ్రిటన్ అనుసరించిన వైఖరికి నిరసనగానూ,భారతప్రధాని అమెరికాపర్యటన నుండి తిరిగి వచ్చే సమయంలో లండన్ విమానాశ్రయంలో అమెరు స్వాగతం చెప్పుటం బ్రిటిష్ ప్రధాని అనుసరించిన అనుచిత వైఖరికి నిరసనగానూ భారతదేశం కామన్వెల్తునుండి వైదొలగాలనే భావం దేశ ప్రజలలో బలపడడం లేదా అని శ్రీ యస్. యం. బెనర్జీ ప్రశ్నించారు.

## ఉత్తర ప్రదేశ్‌లో మొత్తం డిటెన్యూల విడుదల

లక్నో, ఏప్రిల్ 25

ఉత్తరప్రదేశ్‌లోని వివిధ జైళ్ళలో వున్న మొత్తం 32 మంది మార్క్సిస్టు కమ్యూనిస్టు డిటెన్యూల నందరినీ విడుదల చేయవలసిందిగా ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు పంపించిందని నేడిక్కడ అధికార పూర్వకంగా తెలియచేయబడింది.

## డుండంలో ప్రజలపై బాష్పవాయువు

### 11 మంది అరెస్టు

కలకత్తా, ఏప్రిల్ 24

ఇక్కడికి ఏడుమైళ్ళ దూరంలోవున్న డుండంవద్ద పోలీసులతో ఘర్షణపడ్డ కోపోద్రిక్తులైన ప్రజలపై పోలీసులు నేటిరాత్రి బాష్పవాయువు ప్రయోగించారు.

## నేపాల్ - భారత సంబంధాలలో నూతన దశ

### అహమ్మదాబాద్‌లో శ్రీ భాఫా ప్రసంగం

అలహాబాదు, ఏప్రిల్ 25

నేపాల్‌లో పంచాయతీ శకం ప్రారంభం కావడంలో, భారతదేశం నూతనత్వం సంతరించుకొనడంలో గతకొద్దిసంవత్సరకాలంలో భారత్ - నేపాల్ సంబంధాలు కొత్త దశలో ప్రవేశించాయని నేపాల్ ప్రధాన మంత్రి సూర్యబహాదూర్ భాఫా నేడిక్కడ అన్నారు.

మనం ఎదస్సరం, నిర్మాణాత్మకంగా, లక్ష్యసాధన దృష్టితో చూచుకోవాలి అని ఆయిన అన్నారు.

శ్రీ భాఫా. నేడిక్కడ భారత - నేపాల్ మైత్రి ఫోరమ్‌ను ప్రారంభోత్సవం చేస్తూ ఉభయదేశాల మధ్య వున్న స్నేహ సంబంధాలను సుదృఢం చేయాలనీ అన్నారు.

ఈ లాంటి మైత్రి మండలి స్థాపనవల్ల ఉభయదేశాల ప్రజలు మరింతసన్నిహితంగా గలరని ఆయన అన్నారు.

ఈ ఫోరమ్ అధ్యక్షుడు, అలహాబాద్ మాజీమేయరు శ్రీ యస్. యన్. కర్కార్ శ్రీ భాఫాకు స్వాగతం చెబుతూ, నేపాల్ ప్రత్యేక దేశమైనా మత సాంస్కృతిక వ్యవహారాల దృష్ట్యా భారతదేశానికి అనుబంధంవంటిదని అన్నారు.

## రైలు ప్రేలుళ్ళకు నాగులు కారకులని తేలితే ప్రభుత్వ వైఖరిలో మార్పు

### లోక్‌సభలో ప్రధాని శ్రీమతి గాంధీ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

ఇటీవల అస్సాములో జరిగిన రైలు ప్రేలుళ్ళకు నాగ రహస్య నాయకులే బాధ్యులని నిరూపించబడితే వారితో సంప్రదింపులు సాగించే విషయంగూర్చి ప్రభుత్వం పునఃపరిశీలించవలసి వుంటుందని నేడు లోక్‌సభలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

అయితే ఆ ప్రేలుళ్ళకు బాధ్యులు ఫలానా వారని సమ్మకంగా నిర్ధారణ కాలేదని ఆమె అన్నారు. తొందరపడి ఏ నిర్ణయానికీ రావలదని ఆమె సభను కోరారు.

"పరిశీలన జరపడంలో తొట్రుపడేందుకైతే హోం శాఖ నుంచి ఉన్నతోద్యోగిని ఒకరిని ఆ ప్రదేశానికి పంపుతున్నాం. త్వరలో నిర్ణయానికి రాగలందులకు ఆయన తోడ్పడతారు" అని ఆమె చెప్పారు.

లుంటింగ్, దిమాపూర్‌లో ఇటీవల జరిగిన ప్రేలుళ్ళ గురించి పార్లమెంటులో జరిగిన రెండున్నరగంటల చర్చలో జోక్యం కలిగించుకొని శ్రీమతి గాంధి మాట్లాడుతూ చాల ఘాతుకములయిన ఈ దౌర్జన్య చర్యలకు బాధ్యులుగా నిరూపింపబడిన వారికి మరింత కఠోరచర్యలు తీసుకోబడతాయని హామీ యిచ్చారు.

నూరుమందికిపైగా ప్రయాణీకుల మరణానికు, రెండువందలమందికి పైగా గాయపడడానికి కారణభూతములయిన ఆ ప్రేలుళ్ళ విషయంలో ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యులంతా సంతాపమూ, కోపమూ ప్రదర్శించారు.

ఈ ఘటనలు రక్తాన్ని ఉడుకెత్తించేస్తున్నాయంటూ రైల్వేల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ చర్చను ప్రారంభించారు.

దుష్కృత్యులయెడ తక్షణం, గట్టి ప్రతిచర్య తీసుకోవాలన్నారు.

శ్రీ పాటిల్ నాగ విద్రోహులే అనని చేశారనిఅనలేదు. కాని, వెనువెంటనేరహస్య నాగ నాయకులతో సంధానములు జరపడం గురించి మాట్లాడారు. విద్రోహుల్ని అణచేసేందుకు తీసుకొంటున్న చర్యలతో సంబంధం లేని అమాయక ప్రజలు నష్టపడ్డారన్నారు.

నాగ విద్రోహులు దొంగరవాల్సులు జరపకుండా చేసేటందుకు ఆ విధానంలో రైలు మార్గాన్ని కాపాడేందుకూ, రైళ్ళకు సాయుధ సిబ్బంది సాయం ఇవ్వడానికీ చేసిన కృషిని వివరించారు. ఇంక ముందు దెబ్బ కాటూనే టంటుకు మాత్రమే పరిమితమయ్యే ఏర్పాట్లు చాలవనుకుంటానన్నారు.

ఆ ప్రాంతాలలో రైలు మార్గాలకు రక్షణ ఇవ్వలేకపోయినదని ప్రభుత్వాన్ని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు. ఉభయపక్షాల నుంచీ సభ్యులు ప్రేలుళ్ళలో మరణించిన, గాయపడిన వారి యెడ సానుభూతి ప్రకటించారు. రైల్వే కార్మికులు ప్రదర్శిస్తున్న కర్తవ్యపరాయణతను శ్లాఘించారు.

చర్చలలో నాగభూమి సమస్యలూ, నాగ రహస్య నాయకులతో సంభాషణలు గురించి అనేకమంది మాట్లాడారు. పాకిస్తాన్, చైనాలు నాగులకు సహాయం చేస్తున్నారని కొందరు అన్నారు.

స్వతంత్ర అస్సాం కొండజిల్లాల సభ్యుడు శ్రీ జి. జి. స్వెల్ ప్రసంగించిన అనంతరం శ్రీమతి గాంధి జోక్యం కలిగించుకొన్నారు.

సడలులేని కారణాలతో నాగాజాతి వారిని నిందించ వలదనీ, ఇంకా పరిశీలన సాగుతున్నదనీ ఆయన గుర్తు చేశారు.

ఈ దౌర్జన్యకాండను గురించి నాగభూమి ప్రభుత్వం ద్వారా నాగ రహస్యనాయకుల నుంచి తెలుసుకొనేటందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే వారిని కలుసుకోవడానికి రెండు మూడు రోజులు పడుతుందని ఆమె అన్నారు.

శ్రీ హిరేన్‌ముఖర్జీ (కమ్యూ) రైల్వే మంత్రి చెప్పినట్లు తుపాకీ గుండ్ల సమావేశించిగాక సానుభూతితోనూ అర్థం చేసుకొనే ప్రయత్నంతోనూ ఈ జబ్బును సమూలచ్ఛేదం చేయాలి.

శ్రీ రఘునాథ్ సింగ్(కాం, దుష్కృత్యుల యెడ చాల దృఢంగా వ్యవహరించాలి. క్షమించకపోతే అరాజకం ప్రబలుతుంది.

శ్రీ ఎ. పి. శర్మ (కాం) శ్రీ రఘునాథ్ సింగు అభిప్రాయాన్ని సమర్థిస్తూ రైల్వేశాఖ లోపం ఏమీ లేదన్నారు.

శ్రీ ప్రాంక్ అంథోనీ (నామినేటెడ్) సైనికాధికారులను యడేష్యంగా వ్యవహరించవన్నారు. ఇప్పుడు నడుస్తున్న నామమాత్ర సైనికచర్యలతో సమస్య పరిష్కారం కాదు.

శ్రీ ఆర్. ఎస్. పాండే (కాం) మైకేల్ స్కాట్ బరాస కార్యదర్శికీ, బర్మాప్రభుత్వానికీ నాగ విద్రోహుల తరఫున వ్రాసిన లేఖలుదుర్మార్గం అయినను మళ్ళీ రాయుండా దేశంన